తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
23 ఏప్రిల్ 2025
పేజీలు : 10
Follow :

# క్రమశిక్షణతో.. విధులు

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 22 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం తెలిపారు. మంగళవారం ఉదయం ఉమ్మడి జిల్లా నుండి నారాయణపేట జిల్లాకు బదిలీపై వచ్చిన 61 మంది హెూమ్ గార్డ్స్‌తో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు హెూంగార్డులు ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో తమ కేటాయించిన పోలీస్ స్టేషన్లో బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. హెూమ్ గార్డ్స్ బదిలీలు జిల్లా పరిధిలో పూర్తిగా పారదర్శకంగా బదిలీ చేయడం జరుగుతుందని, అందరినీ చిట్టిల ద్వారా డ్రా తీసి తమ కేటాయించిన పోలీస్ స్టేషన్ కి బదిలీ చేయడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. స్టేషన్లో తమకు అప్పగించిన విధులు క్రమశిక్షణతో పాటు బాధ్యతగా పని చేయాలని తెలిపారు. ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న స్వయంగా నన్ను ఆఫీసులో సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. పోస్టింగ్ గురించి ఎలాంటి రేకమెండ్ చేయరాదని తెలిపారు. పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరూ ఇది గుర్తించుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖలో ఒకరు తప్పు చేస్తే అది అందరికీ వర్తిస్తుందని కావున జాగ్రత్తగా నీతి నిజాయితీగా తమ విధులు నిర్వర్తించి ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. హెూంగార్డ్స్ ను ఎంప్టీ సెక్షన్, జనరల్ డ్యూటీ, బ్లూ కోట్స్, ట్రాఫిక్, టప్పల్ డ్యూటీ, వంటి విభాగాల్లో నియమించడం జరిగిందని, వారు తమ కేటాయించిన విభాగాల్లో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హూల్ హక్,ఆర్ ఐ నరసింహ,ఆర్ ఎస్సై లు శివ శంకర్, మద్దయ్య, హెూంగార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు

**పదోన్నతి బాధ్యత పెంచుతుంది**
**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**




ఉద్యోగులకు పదోన్నతులు మరింత బాధ్యత పెంచుతుందని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు.కానిస్టేబుల్ నుండి నుండి మోజేస్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీ ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీ ప్రమోషన్ పొందిన మోజస్ కి హెడ్ కానిస్టేబుల్ పట్టీలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదోన్నతి ఎంతో ఉత్సాహానిస్తుందని, దాంతోపాటు బాధ్యతను కూడా పెంచుతుందని తెలిపారు. విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హూల్ హక్ పాల్గొన్నారు.

## ఎప్పుడైనా ఒకే విధంగా ఉంటాం

### మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు



**పాపన్నపేట, ఏప్రిల్ 22(జనంసాక్షి):** ఎన్నికలకు ముందు ఒకలాగా..ఎన్నికల తర్వాత మరో విధంగా కాకుండా మేము ఎప్పుడైనా ఒకే విధంగా ప్రజల తోనే ఉంటామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. మంగళవారం పాపన్నపేట మండల పరిధి లోని ఎల్లాపూర్,శానాయిపల్లి,లక్ష్మీనగర్,కొత్తపల్లి,ఎ ాపన్నపేట,ఎన్కేపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడారు.గత ప్రభుత్వం పదేండ్లు మాయ మాటలు చెప్పి ఏడుపాయలను అభివృద్ధి చేయలేదని విమర్శించారు. గతంలో ఒక్కసారైనా ఏడుపాయల ఆలయానికి నాటి ముఖ్యమంత్రి రాలేదన్నారు. కానీ ఈప్రభుత్వంలో ఏడుపాయల దుర్గమ్మ ఆలయానికి ముఖ్యమంత్రిని తీసుకువచ్చామని గుర్తు చేశారు. సేవా సంక్షేమ కార్యక్రమాలతో మెదక్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందు వరుసలో ఉంటుందన్నారు.మెదక్ చర్చి,పాపన్నపేటను అభివృద్ధి చేస్తామన్నారు. ఈసందర్బంగా వ్యవసాయ విస్తరణ అధికారులు అభిలాష్,జనార్దన్,రజిత,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమ్మరి విట్టల్,పాపన్నపేట మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యుడు గౌస్,మాజీ జడ్పీటీసీ మల్లప్ప,నాయకులు నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## భూ వివాదంతో కత్తితో దాడి

**వెల్దుర్తి ఏప్రిల్ 22 జనం సాక్షి**
భూ వివాదంతో అర్ధ రాత్రి సమయంలో ఇంటిపై దాడి చేసి ఓ వ్యక్తిపై మరో వ్యక్తి కత్తితో దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెల్దుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన కనికే జయరాములు కనికే రవి సోమవారం నాడు వ్యవసాయ పొలం వద్ద వరి ధాన్యం కోత విషయమై తగాదా పెట్టుకోవడం జరిగిందని కనిక జయరాములు ఇంటిపై అర్ధరాత్రి సమయంలో కనిక రవి దాడి చేసి జయరాములుపై కత్తితో దాడి చేశాడు. రక్తం మడుగులో కొట్టుమిట్టాడుతున్నలతో వెంటనే



స్థానికులు ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## దేశానికే తెలంగాణ రోల్ మోడల్

### - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి

**శివ్వంపేట ఏప్రిల్ 22 జనంసాక్షి:** భారతదేశానికి తెలంగాణ ఒక రోల్ మోడల్ గా నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో, రోజుకు 18 గంటలు శ్రమిస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినీ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆమె స్థానిక పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రాం రెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి లతో కలిసి మండల పరిధిలోని కొత్తపేట, తాళ్ళపల్లి తండా, శివంపేట, పాంబండ, పోతులబోగూడ, మల్లుపల్లి గ్రామాలలో పర్యటించి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుహాసినీ రెడ్డి, వెంకట్రాంరెడ్డిలు మాట్లాడుతూ ఈ ప్రజా పాలన ప్రభుత్వం రైతు, మహిళా పక్షపాతి అనీ అన్నారు. ధరణిలో ఉన్న లోటుపాట్లను తెలుసుకొని, భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి భూభారతి చట్టాన్ని ముఖ్యమంత్రి తీసుకువచ్చారనీ గుర్తు చేశారు. మండల వ్యవసాయ అధికారి లావణ్య, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, సొసైటీ సీఈవో మధు యాదవ్, సొసైటీ డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

### - తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**మహమ్మదాబాద్ ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలిగించరాదని చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో వెంకటరెడ్డి పల్లి మహమ్మదాబాద్ వరి ధాన్య కొనుగోలు కేంద్రంలో సోమవారం కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తడిసిన ధాన్యాన్ని తేమ శాతాన్ని పరిశీలించారు. తేమ శాతం సరిగ్గా ఉన్న అధికారులు రైతులకు టోకెన్లు గన్నీ బస్తాల ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ చేసి రైతులకు ఇబ్బందులు రానీయకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బిజెపి కార్యవర్గ సభ్యుల మిట్ట పరమేశ్వర్. జిల్లా కార్య వర్గ సభ్యులు తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు మూస నర్సింలు, కురువ కృష్ణ.జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి రైతులు యువకులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని ప్రభుత్వం కేంద్రాల్లోనే విక్రయించాలి

### - అదనపు కలెక్టర్ నగేష్



**వెల్దుర్తి ఏప్రిల్ 22 జనం సాక్షి :**
రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించా లని దళారీలను నమ్మి మోసపోవద్దని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. మంగళవారం మండలంలోని కలానుశెట్టిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తూర్పార పట్టే యంత్రం ద్వారా క్లీన్ చేసుకొని తూకం వేయించుకోవాలన్నారు లేనిపక్షంలో రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు తాసిల్దార్ కృష్ణ నర్సింగ్ యాదవ్ ఏపీఎం శంకరయ్య నిర్వాహకులు పాల్గొన్నారు.



## బాలల హక్కులు చట్టాలపై అవగాహన

**జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రతినిధి లక్ష్మీదేవి**

**రాజోలి, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :**
బాలల హక్కులను విస్మరించకుండా పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రతినిధి లక్ష్మీదేవి అన్నారు. మంగళవారం రాజోలి, మానుదొడ్డి గ్రామాలల్లో బాలల హక్కులు చట్టాలపై ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రతినిధి లక్ష్మీదేవి మాట్లాడుతూ..విద్యార్థులకు చైల్డ్ రైట్స్ పోక్సో అక్ట్, సెల్ఫ్ అవేర్నెస్, బాల కార్మికుల హక్కులు, చైల్డ్ మ్యారేజ్ గురించి అవగాహన కల్పించారు. 0 నుండి 18 సంవత్సరాలు గల బాల బాలికల రక్షణ, సంరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ పనిచేస్తుందని అన్నారు. స్కూల్ డ్రాప్ అవుట్ స్టూడెంట్స్, బాల కార్మికులను బడిలో చేర్పించడం కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. బాలలకు ఏ సమస్య వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కి కాల్ చేయాలని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ



**రాజోలి, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :**
ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులతో కలిసి అధికారులు మంగళవారం ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. రాజోలి మండలంలోని తూర్పు గార్లపాడు గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు శాంతమ్మ ఇంటి నిర్మాణానికి అధికారులు ఎంపీడీఓ ఖాజా, గ్రామ పంచాయతీ కార్యదర్శి నారాయణమ్మ భూమి పూజ చేసి నిర్మాణ విధానాన్ని తెలిపారు. అనంతరం ఎంపీడీఓకు ఇంటి లబ్ధిదారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దస్తగిరి, గోపాల్ రెడ్డి, దేవదాసు, ప్రభాకర్, ఎం దేవదాసు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 22 (జనం సాక్షి)**



సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల పోతిరెడ్డిపల్లి విద్యానగర్ కాలనీ లో గుర్తుతెలియని మృతదేహం లవ్యమైనట్టు సంగారెడ్డి రూరల్ ఎస్సై తెలిపారు. వయస్సు సుమారుగా 35 నుండి 40 సంవత్సరాలు ఉంటుందని, ముదురు ఎరుపు రంగులో ఉండి అతడి ఎడమచేతి పైన లవ్ సింబల్ ఉండి అందులో మనీషా అనే పేరు కలిగి ఉన్నాడన్నారు. కుడి చేతికి స్టీల్ కడెం, నలుపు, వంకాయ రంగు, కాషాయం రంగు గల అడ్డ గీతాలు గల ఫుల్ టీ షర్ట్ ను ధరించి ఉన్నాడని తెలిపారు. నీలిరంగుజీన్స్ ప్యాంటు వేసుకుని ఉన్నాడని, అతనిని ఎవరైనా గుర్తిస్తే ఎస్‌హెచ్ఓ సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌కు సెల్ నెంబర్ 8712656746 సమాచారం అందించాలన్నారు.

# పల్లెల ప్రగతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**- ఎం.మోతీలాల్ నాయక్**

**వెల్దండ ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నాయకత్వంలో నియోజక వర్గంలో ప్రతి పల్లెల అభివృద్ధి ప్రగతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్ అన్నారు. మంగళవారం కుప్పగండ్ల, చౌదర్ పల్లి, రాఘాయి పల్లి గ్రామాలలో ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రిరాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి చౌదర్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గ వ్యాప్తంగా మాయమాటలతో ప్రజలను మళ్ళీ మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలనే కుటిల బుద్ధితో శిలాఫలకల చిత్రాలతో భూమిపూజలు చేసి అభివృద్ధి పాతరేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నాయకత్వంలో ప్రతి మారుమూల గిరిజన తండాలతో పాటు గ్రామాలలో అనేక అభివృద్ధి పనులను ప్రారంభించడమే కాకుండా సాగు,తాగు నీరందించే అపర భగీరథ ప్రయత్నం కల్వకుర్తి నియోజక వర్గంలో కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాలకు





పూలమాలలు వేసి నివాళులర్పించి రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, లక్ష్మణ్ నాయక్,శ్రీను నాయక్,చందర్ నాయక్,రమేష్ ముదిరాజ్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్,మాజీ సర్పంచ్ రాములు యాదవ్,రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు దొబ్బల వెంకటయ్య,జగన్,రమేష్ గౌడ్, శివరాజ్ గౌడ్,కొండల్ యాదవ్, చంద్ర శేఖర్, చందు నాయక్,శ్రీధర్,మహేందర్ రెడ్డి, శ్రీశైలం,శంషిద్దిన్,చాంద్ పాషా,చెన్నయ్య గౌడ్, శ్రీను, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో**

## నంగునూరు విద్యార్థికి రెండో ర్యాంకు



**ఎంపీసీ గ్రూపులో 467 మార్కులు సాధించిన స్పందన**

**నంగునూరు,ఏప్రిల్ 22(జనం సాక్షి)**
నంగునూరు మండల కేంద్రానికి చెందిన సందెబోయిన స్పందన అనే విద్యార్థి ఇంటర్ మొదటి సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకును సాధించింది. మండల కేంద్రానికి చెందిన సందెబోయిన లక్ష్మి, సురేష్ దంపతుల కూతురైన స్పందన ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను 467 మార్కులు పొంది రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంకును సాధించింది. రెండో తరగతి వరకు నంగునూరు లోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో, మూడు నుంచి ఎనిమిదవ తరగతి వరకు సిద్దిపేటలోని బ్రిలియంట్ స్కూల్లో చదివింది. తొమ్మిది నుంచి పదవ తరగతి వరకు సిద్దిపేటలోని వికాస్ హైస్కూల్లో చదివింది. పదో తరగతిలో 9.7జీపీఏ సాధించింది. హైదరాబాదులోని అభ్యాస జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ గ్రూపు చదువుతోంది. మార్చిలో జరిగిన మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలను ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో స్పందన 467 మార్కులతో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించింది. స్పందన తల్లిదండ్రులు నంగునూరు చుట్టుపక్కల గ్రామాలలో కూరగాయల అమ్ముతూ తమ పిల్లల్ని చదివిస్తున్నారు. వీరి కుమారుడు సందెబోయిన వికాస్ రాజస్థాన్ రాష్ట్రంలోని శ్రీ పద్మపత్ సింఘానియా విశ్వవిద్యాలయం ఉదయపూర్ లో బీటెక్ చదువుతున్నాడు. బీటెక్‌లో కంప్యూటర్ సైన్స్(ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్) చదువుతున్నాడు. రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించిన స్పందనను గ్రామస్తులు అభినందించారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు చొరవ



**న్యాల్ కల్, ఏప్రిల్ 22 (జనం సాక్షి) :**
మండలంలోని హుమ్నాపూర్ గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణకు స్థానిక పంచాయతీ అధికారులు, గ్రామ పెద్దలు చర్యలు చేపట్టారు. ఎంపీ సురేష్ కుమార్ షట్కార్, మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్చార్జి డాక్టర్ చంద్రశేఖర్ ల చొరవతో గ్రామంలోని శ్రీ అక్కమాదేవి ఆలయ ప్రాంగణంలో మంగళవారం బోరుబావిని తొవ్వించారు. త్వరలోనే గ్రామంలో తాగునీటి ఇద్దరి నివారణకు చర్యలు చేపట్టనున్నట్లు పంచాయతీ అధికారులు, స్థానిక పెద్దలు స్పష్టం చేశారు. కార్యక్రమంలో అధికార పార్టీ శ్రేణులు గుణవంతు పాటిల్, భీమన్న, రాజు, వైద్యనాథ్, సిద్దయ్య స్వామి, రాజు, లోవేష్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో విద్యార్థినుల ప్రతిభ

**పాపన్నపేట,ఏప్రిల్ 22(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంగళవారం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు.ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో 178 మంది పరీక్ష వ్రాయగా.. 129 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో జంగం తేజస్విని బైపీసీలో 945 మార్కులు,కృష్ణవేణి 943 మార్కులతో టాపర్‌గా నిలిచారు. ప్రథమ సంవత్సరంలో 169 మంది పరీక్ష వ్రాయగా..84 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. సీఈసీ విభాగంలో జ్యోతి 388 మార్కులు,ఎంపీసీలో సకీరా





381,బైపీసీలో సుజాత 381 మార్కులు సాధించారు. ఈసందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు,అధ్యాపకులు అభినందించారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



డీఎస్పీ ఎన్ లింగయ్య









**మక్తల్, ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
మక్తల్ మండల కేంద్రంలో ఆజాద్ నగర్, రెడ్డి నగర్, బురాన్ గడ్డ కాలనీలలో మంగళవారం డీఎస్పీ ఎన్ లింగయ్య ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బందితో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఏడు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి కొంతమంది వ్యక్తిగత వివరాలు సేకరించి ఎవరైనా కొత్త వ్యక్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అని చెక్ చేసి సుమారు 350 ఇళ్లను సోదాలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత పోలీసు బాధ్యత అని, నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డిఎస్పి తెలిపారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సిఐలు రామ్ లాల్, ఎస్ఐ లు భాగ్యలక్ష్మి రెడ్డి, అశోక్ బాబు, నవీద్, కృష్ణంరాజు, రాముడు, రాజా శేఖర్, శివ శంకర్, ఏయస్ ఐ లు యచ్ సి లు, జిల్లా స్పెషల్ పార్టీ, పోలీసు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.


## ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

- ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే విక్రయించాలి
- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 22 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ మండలం గగ్గలపల్లి గ్రామంలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్, కూచుకుల్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సకాలంలో ధాన్యం కొంటున్నామని తెలిపారు. సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమణ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఫోటోతో కూడిన ప్రగతి పత్రాలు



**నంగునూరు ఏప్రిల్ 22(జనం సాక్షి):**
మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థులకు వారి ఫోటోతో కూడిన ప్రగతి పత్రాలను ముద్రించి అందించేందుకు ఏర్పాటు చేశారు.

ఈ పాఠశాలలో ఏడవ తరగతి ఉపాధ్యాయుడు ముస్లి రాజు తన తరగతికి చెందిన ప్రతి విద్యార్థి ఫోటోతో పాటు క్లాస్ టీచర్ ఫోటో స్కాన్ చేసి ప్రగతి పత్రంలో వచ్చే విధంగా అప్లోడ్ చేశారు. వీటిని ప్రింట్ తీసి విద్యార్థులకు బుధవారం పాఠశాలలో నిర్వహించే పేరెంట్ టీచర్ సమావేశంలో తల్లిదండ్రుల సమక్షంలో ఏడవ తరగతి విద్యార్థులకు అందజేస్తామని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ప్రగతి పత్రాలపై ఫోటోలను ప్రింట్ చేసి అన్ని తరగతులు విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందిస్తామన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**చిలప్ చేడ్, ఏప్రిల్ 22జనంసాక్షి :**
మండలంలోని అజ్జమర్రి గ్రామానికి చెందిన బాయికాడి మల్లమ్మ భర్త భూమయ్య గతంలో అనారోగ్య కారణంగా హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా రూ. 55,000 మంజూరు అయ్యింది. చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొత్త కాపు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బాధితురాలు మల్లమ్మకు చెక్కును అందజేశారు.



## గ్రామీణ విద్యను పటిష్టం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

- విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ వెంకటేష్



**కల్వకుర్తి ఏప్రిల్ 22(జనం సాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని రాష్ట విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్, టీ షార్ట్ సీఈవో వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్,సీనియర్ నాయకులు రామస్వామి, ఆలీ లు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి సహకరించాలని వారినీ కోరారు. టి షాట్ ద్వారా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలు రూపొందించాలని వారితో పేర్కొన్నారు. స్పందించిన విద్యా కమిషన్ చారకొండ వెంకటేష్, టి సాట్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డిలు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రాంత విద్యార్థులకు మేలు జరిగేలా చూస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం సంజీవ్ కుమార్ యాదవ్ వారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## నేడే భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

- శ్రీరంగాపూర్ తాసిల్దార్ ఎస్ మురళి గౌడ్



**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)**
బుధవారం ఉదయం 11:30 గంటలకు శ్రీరంగాపూర్ క్లస్టర్ పరిధిలో శ్రీరంగాపూర గ్రామ రైతు వేదిక నందు భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని తహసిల్దార్ ఎస్. మురళి గౌడ్ పేర్కొన్నారు. ఇట్టి అవగాహన సదస్సుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు, ఆర్డిఓ డి సుబ్రహ్మణ్యం హాజరవుతున్నారు. ఈ సదస్సులో ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టం వలన రైతులకు లాభాలు, సందేహాలకు నివృత్తి చేస్తారు. రైతులు ఈ అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తహసిల్దార్ ఎస్.మురళి గౌడ్ తెలిపారు.

## రజతోత్సవ సభకు అపూర్వ స్పందన

- మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్



**వనపర్తి,ఏప్రిల్22 (జనంసాక్షి):**
ఈనెల 27న వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ నిర్వహించనున్న రజతోత్సవ సభలో పాల్గొనడానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నదని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ వెల్లడించారు. మంగళవారం వనపర్తి మండలం ఖాసీంనగర్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. సభకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేసి వాటిని గ్రామంలోని ఇండ్ల గోడలపై అతికించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కిన రేవంత్ రెడ్డి ఆయన సర్కార్‌పై ప్రజానీకం తీవ్ర ఆగ్రహంతో ఉందన్నారు. రజతోత్సవ సభతో కాంగ్రెస్ ఉనికి కోల్పోవడం ఖాయం అన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో రజతోత్సవ సభకు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు కదులుతున్నారని, భారత రాజకీయ చరిత్రలో ఈ సభ చారిత్రాత్మక అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు కే. మాణిక్యం నాయకులు రాము, గర్గం వెంకటయ్య, నర్సింహ్మా, రామన్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్‌లో ముందస్తు బడిబాట

**నంగునూరు, ఏప్రిల్ 22 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో మంగళవారం ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు లక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, మల్లేశం విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యా యులచే విద్య బోధన జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ బడిలోని విద్యార్థుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం ఐదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులచే మగ్దుంపూర్ పాఠశాలను సందర్శింపజేసారు. మగ్దుంపూర్ పాఠశాల విద్యార్థులు చప్పట్లు కొడుతూ నూతన విద్యార్థులను తమ పాఠశాలలోకి ఆహ్వానించారు. మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాసులను, కంప్యూటర్ ల్యాబ్‌ను, ప్రయోగశాలను, గ్రంథాలయ పుస్తకాలను, క్రీడల గదిని చూపించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపా ధ్యాయులు బైరు సత్తయ్య, కత్తుల లక్ష్మారెడ్డి, జీడి పల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశురాములు, ఆది రాల సాయినాథ



శర్మ, ముస్లి రాజు, తడకంటి రాజు విద్యార్థులకు డిజిటల్ క్లాసులను పరిచయం చేశారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**వీపనగండ్ల, ఏప్రిల్ 23 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను జిల్లా పర్యాటక అధికారి కల్వరల నరసింహ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలు అనారోగ్యం పాలైనప్పుడు ఆర్థికంగా సీఎం సహాయనిధి నిధులు ఎంతో ఉపయోగకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో గ్రామానికి చెందిన బత్తుల పుష్పావతికి 45 వేల రూపాయల చెక్కును అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు చింతా దయాకర్, పోచమోని తిరుపతయ్య, భాస్కర్ గౌడ్, ఈల కత్తి ఆంజనేయులు, సాయి ప్రసాద్, రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుని కుటుంబానికి అండగా ఉంటాం

**- ఆర్థిక సహాయం అందించిన కల్వకుర్తి ఎమ్మార్పీఎస్ నాయకులు**



**కల్వకుర్తి ఏప్రిల్ 22(జనం సాక్షి)**

కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన జోగుబంగారయ్య ఫిబ్రవరిలో నాగర్ కర్నూల్ రోడ్డులో తూర్కలపల్లి గెట్ దగ్గర యాక్సిడెంట్‌లో మరణించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం లో మరియు మాదిగ జాతి అభివృద్ధిలో తన వంతుగా ప్రయత్నం చేసేవాడు. ఆ విషయాన్నీ గుర్తించిన మన మాదిగ జాతి ఉద్యోగ సంఘం నాయకులు, వివిధ రాజకీయంలో పనిచేస్తున్న వాళ్లు కూడా హెల్ప్ చేశారు. జాతి బిడ్డలు తమ కుటుంబానికి అండగా ఉండాలని 20 వేల రూపాయలు సేకరించి. జోగు బంగా రయ్య కుటుంబానికి ఆర్థిక సాయం తన తండ్రికి ఇవ్వడం జరిగింది. ఈ ఆర్థిక సహాయం కొరకు ముందున్నడిపించినటువంటి ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మబ్బు సాయిలు మాదిగ, రామస్వామి, భీమయ్య తాడెంచిన్న, వింజమూర్ మబ్బు రామరాజు, భాస్కర్,దుబ్బ నాగేష్, రమేష్ ,శేఖర్, ఆంజనేయులు, జంగయ్య, రమేష్, నిరంజన్. తదితరులు ఉన్నారు.

## గ్రామసభల ద్వారా ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక చేయాలి

**- తాసిల్దార్ ఎస్ మురళి గౌడ్‌కి వినతి పత్రం**

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 22 (జనం సాక్షి) :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్‌కి, మండల అభివృద్ధి అధికారికి నిరుపేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లను ఇందిరమ్మ కమిటీల ద్వారా అక్రమాలు జరిగే అవకాశం ఉన్నందున గ్రామసభల ద్వారా గ్రామానికి కేటాయించిన ఇండ్లను ఫైనల్ చేయాలని నాలుగు గోడల మధ్య లబ్ధిదారులు ఎంపిక చేపట్టరాదని ప్రజల అందరి మధ్యలో గ్రామసభ నిర్వహించి ఎంపిక చేయాలని వినతి పత్రం సమర్పించారు. వినతిని కలెక్టర్ దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని తదితర అధికారులకు విన్నవించుకుంటూ వారికి అందజేశారు. కార్యక్రమానికి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గోవిందు, మండల రైతు కమిటీ అధ్యక్షులు రాముడు, బి రమేష్, అంజి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



**ఇంటర్ ఫలితాల్లో ...**

## గీత కాలేజీ విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు





ఎస్. డి. సాజిద్
సి. ఇ. సి విభాగం
468/500



ఎస్.కీర్తన(ద్వితీయ సంవత్సరం)
ఎం. పి. సి.విభాగం
992/1000



టి.కృతిక
ఎం. పి. సి విభాగం
468/470



సి. హెచ్.నిహారిక
(ద్వితీయ సంవత్సరం)
సి. ఇ. సి.విభాగం
969/1000 హాల్ టికెట్



బి. శ్రీజ
బై. పి. సి.( ద్వితీయ సంవత్సరం)
994/1000



సి.హెచ్.మహేష్ యాదవ్
బై. పి.సి.విభాగం
433/440

**తూప్రాన్ ఏప్రిల్ 22 జనం సాక్షి):** ఇంటర్ ప్రథమ ద్వితీయ ఫలితాలలో తూప్రాన్ గీతా కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించి నట్లు గీతా స్కూల్ కళాశాల కరస్పాండెంట్ రామాంజనేయులు తెలిపారు. విద్యార్థుల అకుంఠిత దీక్షతో, ఉపాధ్యాయుల క్రమశిక్షణ బోధనతో అత్యధిక రాకులు సాధించాలని అన్నారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్నట్లు తెలిపారు. అద్భుత ఫలితాలు సాధించడంలో హద్యాత్మికుల ప్రణాళిక బద్ధమైన కృషి విద్యార్థుల నిరంతర శ్రమ కళాశాల వాతావరణం ముఖ్య కారణాలని అన్నారు. టి.కృతిక మొదటి సంవత్సరం ఎం.పి.సి విభాగంలో 470 మార్కు లకు గాను 468 మార్కులతో రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంకు సాధించగా, బై.పి.సి విభాగంలో సి. హెచ్.మహేష్ 440 మార్కులకు గాను 433 మార్కులు, సి.ఇ.సి విభాగంలో సాజిద్ 500 మార్కులకు గాను 468 అత్యధిక మార్కులు సాధించారన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్స రంలో ఎం.పి.సి విభాగంలో ఎస్.కీర్తన 1000 మార్కులకు గాను 992 మార్కులు, బై.పి.సి విభా గంలో బి.శ్రీజ 994 మార్కులు, సి.ఇ.సి విభా గంలో సి.హెచ్.నిహారిక 969 మార్కులతో ప్రభ ంజనం సృష్టించారు. అత్యధిక మార్కులు సాధిం చిన సందర్భంగా కళాశాల చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు బి. రాఘవేందర్ గౌడ్, కె .నారాయణ గుప్త, ఎం.కృష్ణ, కె. ప్రసాద్‌తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజు,ఇంచార్జి ప్రిన్సిపాల్ సుధారాణి,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## గో రక్షణతో ప్రపంచశాంతి

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**సంగారెడ్డి, అమీన్పూర్ ఏప్రిల్ 22(జనం సాక్షి)**



గోవులను రక్షించినప్పుడే ప్రపంచం శాంతియుతంగా ఉంటుందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బీరంగూడ లో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గోపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోసంరక్షణ కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. బీరంగూడ గోశాల లో సుమారు 1100 గోవుల సంరక్షణ జరుగుతుందన్నారు. ఈ గోశాల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆయనతోపాటు అమీన్పూర్ తాసిల్దార్ వెంకటస్వామి, ఆర్ ఐ రఘునాథ రెడ్డి, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, తాజా మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'యంగ్ ఇండియా' స్కూల్ స్థల పరిశీలన

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**సంగారెడ్డి,అమీన్పూర్ ఏప్రిల్ 22(జనం సాక్షి)**



నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి విద్యార్థు లకు అత్యాధునిక వసతులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న లక్ష్యంతో నవోదయ విద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి.. ప్రభుత్వానికి నివేదిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ గోశాల సమీపంలో గల ప్రభుత్వ సర్వే నంబర్ 993లో విద్యాసంస్థల ఏర్పాటు కోసం స్థానిక అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతి నిధులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే నవోదయ విద్యాలయాన్ని అమీన్పూర్‌లో ఏర్పాటు చేసేందుకు కోసం ప్రభుత్వ స్థలాల వివరాలను పంపాలని ఇప్పటికే సంబంధించిన అధికారులు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం సైతం స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. నవోదయ విద్యాలయం కోసం 20 ఎకరాలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం 20 ఎకరాలు, మినీ స్టేడియం కోసం 5 ఎకరాలు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపనున్నట్లు తెలిపారు. విద్యాసంస్థలు ఏర్పాటు అయితే.. నియోజకవర్గంలోని పేద మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ విద్య ఉచితంగా అందు బాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మినీ స్టేడియం పనులను సైతం అతి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆర్ఐ రఘునాథ్ రెడ్డి, గోపాల్, ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**- పశు సంవర్ధక శాఖాధికారి డా.వెంకటయ్య**



**పాపన్నపేట,ఏప్రిల్ 22 (జనంసాక్షి):** పాడి రైతులు రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశు సంవర్ధక శాఖ మెదక్ జిల్లా ఇంచార్జ్ అధికారి డా.వెంకటయ్య పేర్కొన్నారు. గాజులగూడెం గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొడుపాక ప్రాథమిక పశు వైద్య కేంద్రంలోని వ్యాక్సిన్,రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ వ్యాధి సోకితే మరణాల శాతం తక్కువ అయినప్పటికీ,పశువుల ఉత్పాదక శక్తి,పునరుత్పత్తి శక్తి తగ్గుతుందన్నారు. జాతీయ పశు వ్యాధుల నివారణలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 15 వ తేదీ నుండి మే 14 వరకు జరుగుతుందన్నారు. పశువులలో వ్యాధి లక్షణాలు అధిక జ్వరంతో నీరసించి నోరు గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి నోటి లో (గాయలు) తో ఆహారం తీసుకోకుండా నోటి నుండి చొంగ కారుస్తూ ఉంటాయన్నారు.డాక్టర్ ప్రవీణ్ కుమార్,సిబ్బంది అడివప్ప,రైతులు ఉన్నారు.

# ఈదమ్మ తల్లి ఆలయ అభివృద్ధి జరిగేనా ?

### దశబ్దాలు గడుస్తున్నా సదుపాయాలు కరువు..
### నూతన ఆలయం నిర్మించాలి భక్తులు





**ఖిల్లా ఘనపురం, 22 ఏప్రిల్ (జనం సాక్షి) :**
ఖిల్లా ఘనపురం కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి ఈదమ్మా తల్లి ఆలయం శిథిల వ్యవస్థకు చేరుతోంది. నూతన ఆలయం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినప్పటికీ పనులు ముందుకు సాగడం లేదు. దశాబ్దాల కాలం నుండి గ్రామ దేవత భక్తులకు అభయం ఇస్తున్నది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో అంగరంగ వైభవంగా వారం రోజుల పాటు జరిగే ఈదమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక దుప దీప నావైద్యాలతో పూజలు నిర్వహిస్తారు. జాతరలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటారు. కాలం గడుస్తున్న కొద్ది ఆలయం అభివృద్ధికి నోచుకోవడం లేదు. ప్రస్తుత ఆలయంలో సరైనా సదుపాయాలు లేక ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారు. ఈదమ్మ తల్లి ఆలయ పున నిర్మాణ పనులు జరగాలని గతంలో పలుమార్లు గ్రామ పెద్దలు ముందుకు వచ్చి నప్పటికి వివిధ కారణాల వల్ల పనులు వాయిదా పడుతూ వచ్చాయి. చరిత్ర గల గ్రామ దేవత ఆలయం శితిలవ్యవస్థ కు చేరుతున్న తరుణంలో నూతన ఆలయం నిర్మించాలని మండల పరిధిలోని అన్ని గ్రామల భక్తులు ప్రజలు కోరుతున్నారు.

### ఆలయం నిర్మాణంలో సహకారాలు అందిస్తాం



తరతరాలుగా ఈదమ్మ తల్లి జాతర సందర్భంలో దీప దూప నైవేద్యాలను శాలి వాహనులె పూజరులై ముందుకు వచ్చి పనిచేస్తున్నాము. నూతన ఆలయం నిర్మాణంలో మా వంతు సహాయ సహకారాలు అందిస్తాం. గతంలో కూడా ఈదమ్మ తల్లి దేవాలయాన్ని నిర్మించాలని అనుకున్నాం. పలు కారణాలవల్ల ముందుకు సగలేదు. దేవాలయానికి భారీ ఎత్తున నిధులు కావాలి ఈదమ్మ తల్లి గణపురం గ్రామానికి కాదు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలకు ఈ దేవాలయము ప్రాముఖ్యంగా ఉన్నది. ప్రతి సంవత్సరం కూడా ఫిబ్రవరి నెలలో వచ్చే జాతరకు పలు ప్రదేశాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కలు తీర్చుకొని వెళు ్తంటారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న స్థలంలో నూతన ఆలయం నిర్మించాలి. మండల స్థాయి నాయకులకు విన్నపిస్తూ మా వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఆలయ నిర్మాణంలో ఉంటాయి.

**- కుమ్మరి శేషయ్య.**

### నిర్మాణ కమిటీని ఏర్పాటు చెయ్యాలి



గ్రామ దేవత ఈదమ్మ తల్లి ఆలయం నిర్మాణం చేయుటలో ఆలయ కమిటీ ఏర్పాటు చెయ్యలి. మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతి నిధులు నాయకులు హిందూ సంఘాల వారు ముందుకు వచ్చి నూతన ఆలయం నిర్మించుటకు సమావేశం ఏర్పాటు చేసి ఆలయ నిర్మాణ కమిటీని పూర్తి స్థాయిలో నిర్మించుకొని విరాళాలు సేకరించి అదునాతన అంగులతో గ్రామ దేవత దేవాలయం నిర్మించాలి.

**- దాసర్ల భూమయ్య, వడ్డెర సంగం జిల్లా అధ్యక్షులు.**

### ఆలయ నిర్మాణ పనులను చేపట్టాలి



మహిమ గల దేవత ఈదమ్మ తల్లి ఆలయ పున నిర్మాణం చేపట్టాలి దశాబ్దాల కాలం నుండి ఎలాంటి అభివృద్ధి పనులకు నోచు కొని దేవాలయన్ని మండలంలోని ఉన్న అన్ని గ్రామాల భక్తులు ప్రజలు నాయకులు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణ పనులను చేపట్టాలి.

**- బెస్త దీవిటి సత్తయ్య**



## వరి ధాన్యం లారీ బోల్తా

**చారకొండ, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** మండలంలోని జడ్చర్ల- కోదాడ జాతీయ రహదారిపై లారీ బోల్తా పడిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారుజామున వరి ధాన్యంతో కల్వకుర్తి వైపు నుండి దేవరకొండ వైపు వెళ్తున్న భర్తి లారీ టైర్ ఊడి సమీప పొలాల్లో పడింది, దీంతో లారీ అదుపు తప్పి రోడ్డుకు పక్కన బోల్తా పడి, వరి ధాన్యం సంచులు కింద పడ్డాయి. డ్రైవర్ మహమ్మద్ కు ఎలాంటి గాయాలు అవ్వకుండా సురక్షితంగా బయటపడ్డాడు. ఘటన స్థలాన్ని ఎస్ఐ శంషోద్దీన్ పరిశీలించారు.

## పశువులకు టీకాలు వేయించాలి

**- వెల్దండ పశు వైద్యాధికారి పి. శ్యాంసుందర్**





**వెల్దండ ఏప్రిల్ 22 (జనంసాక్షి) :**
పశువులకు టీకాలు వేయించాలని వెల్దండ పశు వైద్యాధికారి పి. శ్యాంసుందర్ అన్నారు. వెల్దండ మండలం లోని అజిలాపూర్, కుప్పగండ్ల, సిలోని భావి తండా గ్రామలలోని పశువులకు గాలి కుంటు వ్యాధి రోగ నివారణ టీకాలు వేశారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, పశువైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీను, తిరుపతయ్య, గోపాలమిత్రలు బాలు, మొగులయ్య, సాయిబాబా, విజేందర్ రైతులు చెన్నయ్య గౌడ్ , నరేశ్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఐతోల్ ప్రాథమిక పాఠశాలలో

## పుస్తకాల ఆవిష్కరణ



**తాడూర్ ఏప్రిల్ 22(జనంసాక్షి)**
ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా మహనీయుల జీవిత చరిత్రల ఐతోల్ ప్రాథమిక పాఠశాలలో పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించి నటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి మహనీయుల జీవిత చరిత్రల పుస్తకారులను ఆవిష్కరి నమస్కరించడం పాటు పాఠశాల ఆవరణలో ఒక పూల మొక్కను నాటడం, పాఠశాలలో 2024-25 సంవత్సరంలో జరిగినటువంటి వినూత్న కార్యక్రమంలో ఫోటో గ్యాలరీని తిలకించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ విద్యార్థులు చిన్నతనం నుంచే మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు చదవాలని మెదడును ఎల్లప్పుడూ చురుకుగా ఉంచుకోవాలని అన్నారు. మండల విద్యాధికారి జి. శ్రీనివాస రెడ్డి, శిరసావాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అల్లంపల్లి రమేష్ కుమార్, జడ్.పి.హెచ్.ఎస్ ఐతోల్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, క్లాస్మేట్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షులు పోల శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు ప్రసాద్, తాడూరు మండల మహిళా అధ్యక్షురాలు అనురాధ పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ




**అచ్చంపేట ఏప్రిల్ 22 (జనం సాక్షి):** మండల పరిధిలోని ఐనోలు పీవీటీజీ బాలికల గురుకుల విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో తమ ప్రతిభను చాటారు. బైపీసీలో 27 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 23 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీలో 30 మందికి గాను 25 మంది ఉత్తీర్ణత సాధించారు. బైపీసీ విద్యార్థి అక్కారపు అశ్విని 974/1000 మార్కులతో గురుకుల టాపర్‌గా నిలిచారు. శిరీష 951/1000, కేతావత్ దివ్య 924/1000 మార్కులు సాధించారు. ఎంపీసీలో ఆర్. అనూష 968, సరోజ 928/1000, నందిని 897/1000 మార్కులు సాధించారు. తమ గురుకుల కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో 84.2 ఉత్తీర్ణత సాధించారని గురుకుల ప్రిన్సిపాల్ కె. పుష్పలత తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీలో ఎ. చిన్ని 427/440, బి సింధు 411/440 కే. హరిత 387/440 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పత్లావత్ ప్రీతి 452/470, కే. వశిత 448/470, ఎన్. శృతి 399/470 మార్కులు సాధించారు.

## ఆకుకూరలతో ఆరోగ్య రక్షణ

**కృష్ణ, ఏప్రిల్ 22 (జనం సాక్షి):**
మండలం ముడుమాల్ గ్రామం, అంగన్వాడి కేంద్రంలో పోషకాహారం ఉపాధ్యాయులు వారోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణులు, పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ వహించి పోషక ఆహారాన్ని అందించాలని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి గర్భిణీ స్త్రీలకు బరువులు తీయడం, అంగన్వాడి కేంద్రంలో గర్భవతులు బాలింతలు రోజు వచ్చి ఆరోగ్యకరమైన భోజనం తినడం గురించి, పిల్లలతో పెరుగుదల పర్యవేక్షణ, పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం పౌష్టికాహారం అన్నారు. బాలింతలు తమ శిశువులకు ఆరు నెలల పాలు పాటు తల్లిపాలనే ఇవ్వాలన్నారు. అప్పుడే శిశువుల్లో రోగనిరోధక శక్తి పెరిగే ఆరోగ్యంగా ఎరువు ఎదుగుతారని అన్నారు. ముఖ్యంగా చిరుధాన్యాలు ఆకుకూరలు, పాలు, పండ్లు, గుడ్లు ఇవ్వాలని తినాలని అన్నారు. దీంతో పాటు వ్యాధి నిరోధక టీకాలను వెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు, సునీత, దౌలత్ బి, కవిత, వెంకటేశ్వరి,మహీళలు, తదితరులు పాల్గొన్నారు.






## పుడమి ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ

**మక్తల్ టౌన్ ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
మక్తల్ పట్టణంలో ధరిత్రి దినోత్సవ సందర్భంగా పుడమి ఫౌండేషన్‌ను స్థాపించారు. పుడమి ఫౌండేషన్ లోగో ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా పశ్చిమాద్రి విరక్తమఠ సంస్థాన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్ద లింగ స్వాముల చేతులమీదుగా లోగోను ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. పుడమి ఫౌండేషన్ మక్తల్ పట్టణ పరిసర ప్రాంతాలలో నిరుపేదలకు అనాథలకు బడి బయట ఉన్న, ఆర్థిక సమానతలు తొలగించడం, బాల కార్మికుల నిర్మూలనకు, రాజ్యాంగ పరిరక్షణపై అవగాహన, చట్టాలు వాటి పరిరక్షణ, బాల్య వివాహాలను నిర్మూలించడం, అలాగే నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం వారి కుటుంబాలను కాపాడుకునే దిశగా అడుగులు వేస్తూ ఉండడానికి నాంది పలుకుతుందని పుడమి ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో అవధూత ఎల్లలింగ తాత, గుర్లపల్లి మఠం. ఫౌండేషన్ వైస్ చైర్మెన్ రవికుమార్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జుట్ల సుదర్శన్ కుమార్, కోశాధికారి గోలపల్లి అక్షయ్ కుమార్ తేజ, జాంట్ సెక్రటరీ గుడిసె రాజేష్, ప్యాట పవన్ కళ్యాణ్, కె. ప్రవీణ్ కుమార్, బాయికాడి రాజశేఖర్ రెడ్డి, మహేష్ సాగర్, బ్యాగరి సురేష్, మద్దిలేటి, పృథ్వీరాజ్, లీగల్ అడ్వైజర్ కవిత, కేవిఎస్ పీఎస్ నాయకులు లింగన్న, నరసింహులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థిని శ్రావణి జిల్లా టాపర్



**చారకొండ, ఏప్రిల్ 22 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపీసీ రెండవ పరీక్ష పలితాల్లో ఎం. శ్రావణి 975 సాధించి జిల్లా కేజీబీవీ కళాశాల్లో మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా మొదటి సంవత్సరం బైపీసీలో ఎ. లావణ్య 429 సాధించిందని కేజీబీవీ కళాశాల ఎస్ వో మంజుల పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 55 శాతం, రెండవ సంవత్సరంలో 71 శాత ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. ఈసందరర్భంగా శ్రావణి, లావణ్యను టీచర్లు అభినందించారు.

## అంగన్వాడి టీచర్ మృతి

**- నివాళులర్పించిన సిఐటియు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నేతలు**





**చారకొండ, ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
మండలంలోని జూపల్లి గ్రామంలో లక్ష్మమ్మ గత 17 సంవత్సరాల నుండి అంగన్వాడి టీచర్‌గా పని చేస్తూ గ్రామానికి సేవలందించింది. అంగన్వాడి యూనియన్‌లో చురుకుగా పాల్గొంటూ అంగన్వాడి సమస్యల కోసం నిరం తరం పనిచేసిన లక్ష్మమ్మ మంగళవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. జూపల్లిలో అంగన్వాడి టీచర్ మృతి కి సంతాపం తెలియజేసి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. అదేవిధంగా లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు కల్వకుర్తి సిడిపిఓ భాగ్యలక్ష్మి 20 వేలు, వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు 10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, సిఐటియునాయకులు బి శివ రాములు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలస్వామి, అంగన్వాడీ టీచర్లు రాములమ్మ, నిర్మల ,అలివేల సూర్యకళ, వెల్దండ, జూపల్లి, వంగూరు సెక్టార్ నుండి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ పాఠశాలలో మజాకా చిత్రం నటులు

**- విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల వితరణ**
**- పాఠశాల యాజమాన్యంచే నటులకు ఘన సన్మానం**




**మక్తల్, ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని స్థానిక శాంతి నికేతన్ గ్రామర్ హై స్కూల్ పాఠశాలలో మంగళవారం మజాకా చిత్రంలో నటించిన నటులు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డివిచారి ఆధ్వర్యంలో పాఠశాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డు వితరణ చేయడానికి మజాకా చిత్రంలో నటించిన జోగారావు శర్మ, అదేవిధంగా మూడు ముళ్ళు సీరియల్ లో నటించిన కే. కిరణ్ నాయుడు, డైరెక్టర్ హరి నాథ్ రెడ్డిలు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డు అందించడంతో చిన్నారుల్లో ఎంతో ఉత్తేజం, ఉత్సహం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా నటులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. శాంతి నికేతన్ పాఠశాల కరస్పండెంట్ డి.వీ చారి విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఎంతగానో కృషి చేస్తున్నారని తెలియజేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డివిచారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు మంచి విద్యాబుద్ధులు నేర్పుతున్నారు కానీ మనం మాత్రం సెల్ఫోన్లకు అలవాటయ్యి చదువు పైన శ్రద్ధ పెట్టలేకపోతున్నాం. ఇకనైనా విద్యార్థులు గురువులు చెప్పే విషయాలను సూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి.వీ.చారి, ప్రిన్సిపాల్ రోహిణి, బ్రహ్మానందం, పద్మా, ఇందిరా, అమ్రేష్, మోనా నాయక్, వెంకటేష్, మహాలక్ష్మి, జయా శ్రీ, హైమావతి, సబిహా, మౌనిక, మోబినా, విద్యార్థులు పాల్గొన్నారు.

## పావురానికి ఉరి- అక్కడిక్కడే మృతి

**- ఖననం చేసిన డిఇఓ డ్రైవర్**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 22 (జనం సాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం ఉరి పడి ఓ పావురం మరణించింది. ఆ పావురానికి జిల్లా విద్యాశాఖ అధికారి వాహనం డ్రైవర్ అశోక్ అంత్యక్రియలు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే కలెక్టరేట్ లో ఉద్యోగులు, సిబ్బంది అల్పాహారం, బోజనాలు చేసిన తరువాత మిగిలిన ఆహారపదార్థాలను చెత్తబుట్టలో వేస్తుంటారు. అయితే ఆ చెత్తబుట్టలో ఉండే ఆహారాన్ని తినే క్రమంలో అందులో ఉన్న ఒక ప్లాస్టిక్ వైరు ఆ పావురం మెడకు చుట్టుకుంది.ఆ పావురం ఎగురుకుంటూ కలెక్టరేట్ లోని రెండవ అంతస్తులో అటు,ఇటూ తిరిగాడుతున్న క్రమంలో ఆ ప్లాస్టిక్ వైరు పావురం గొంతుకు బిగుసుకొని ఉరి పడడంతో అక్కడిక్కడే మరణించడం జరిగింది. ఉరి పడి ప్రాణాలు కోల్పోయిన పావురాన్ని చూసిన జిల్లా విద్యాశాఖాధికారి వాహనం డ్రైవర్ అశోక్ ఆ పావురాన్ని తీసి కలెక్టరేట్‌కు కొంత దూరంలో అంత్యక్రియలు నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రకృతిలో ఉండే ప్రాణులకు ఎంత హాని కలుగుతుందని,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి,వాడిన ప్లాస్టిక్ వస్తువులను ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఎల్కూర్ లో పోషణ పక్షోత్సవాలు

**మల్దకల్ ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని ఎల్కూరు అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ గర్భిణి స్త్రీల ఆరోగ్యంపై వెయ్యి రోజుల ప్రాముఖ్యతను గురించి చర్చించారు. తల్లి బిడ్డల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి, అంగన్వాడీ టీచర్లు షమీమ్, సునీత,హేమలత గర్భిణీలు, బాలింతలు,కిశోర బాలికలు,చిన్నారులు పాల్గొన్నారు.



## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**మక్తల్, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** మక్తల్ మండలంలోని గోలపల్లి మండల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జరిగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి అనిల్ గౌడ్ ఐదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు తమ చేతుల మీదుగా మార్కుల పట్టాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ అనిల్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సైతం అత్యుత్తమమైన, నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని తెలిపారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు, మెరుగైన బోధనా పద్ధతులు అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ ప్రాథమిక పాఠశాల చైర్మన్, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు కే శ్రీకాంత్, ఇందిర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల గ్రాడ్యుయేషన్ పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## అతి త్వరలో 150 పడకల ఆసుపత్రి పనులు ప్రారంభం




**- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషి అభినందనీయం**
**- కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**మక్తల్, ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
మున్సిపాలిటీ పరిధిలోని 916, 917 సర్వే నంబర్ లో 150పడకల ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించి అక్కడే నిర్మాణం చేపట్టాలని గత కొన్ని మాసాల నుండి ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి చేస్తున్న ప్రయత్నం కొలిక్కి వచ్చిందని.. అతి త్వరలోనే పనులు ప్రారంభించి, శరవేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..150 పడకల ఆసుపత్రి నిర్ధారిత స్థలం. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పరిధిలోనిదని మక్తల్ పాలన చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక ప్రభుత్వ సంస్థకు సంబంధించినటువంటి ఆస్తి మరో ప్రభుత్వ సంస్థకు బదలాయింపు జరగడం ఇదే తొలిసారి అని ఇందులో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషి ఎనలేనిదని కొనియాడారు. ప్రభుత్వపరంగా అన్ని అనుమతులతో కూడిన ప్రొసీడింగ్ ఉత్తర్వులు హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్డెంట్‌కు అందించడం జరిగిందని, అతి త్వరలో 150 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా ప్రారంభించుకునేందుకు అన్ని విధాల పాలన పరమైన అనుమతులు రావడం పట్ల హర్ష వ్యక్తపరిచారు. అతి త్వరలో ఆసుపత్రి పనులు ప్రారంభించి, శరవేగంగా పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కట్ట సురేష్ కుమార్ గుప్తా, చంద్రకాంత్ గౌడ్, బి.గణేష్ కుమార్, సాయి ఫైనాన్స్ శీను, ఏ. రవికుమార్, కట్ట వెంకటేష్, గాయత్రి అనిల్ కుమార్, హనుమంతు, జుట్ల అంజప్ప, నరసింహ పాల్గొన్నారు.

# ప్రాణదాతగా పేరు తెచ్చుకోవాలి



- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి
- ఎంజేఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయంతో ఎంబీబీఎస్ పూర్తి చేసిన గిరిజన యువతి శ్యామల

**బిజినేపల్లి ఏప్రిల్ 22 జనం సాక్షి :** గ్రామీణ ప్రాంత నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రాణదాతగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఎంబీబీఎస్ వైద్య విద్య పూర్తి చేసిన కాట్రావత్ శ్యామలను మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, మర్రి జమున దంపతులు ఆశీర్వదించారు. బిజినేపల్లి మండలంలోని ఊడుగులకుంట తాండకు చెందిన కాట్రావత్ పాండు నాయక్, కాట్రావత్ చందిల కూతురు కాట్రావత్ శ్యామలకు 4 సంవత్సరాల క్రితం ఎంబీబీఎస్‌లో సీటు వచ్చిన రెక్కాడితే గాని డొక్క నిండని కటిక పేదరికంలో మగ్గుతున్న వీరి పరిస్థితిని తెలుసుకొని అప్పటి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తన ఎంజేఆర్ ట్రస్ట్ ద్వారా 4 ఏండ్ల పాటు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.

ఎంబీబీఎస్ విద్య పూర్తి చేసుకొని పట్టాతో మంగళవారం హైదారాబాద్ లోని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి స్వగృహంలో శ్యామల తన తల్లిదండ్రులతో మాజీ ఎమ్మెల్యే దంపతులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎంబీబీఎస్ పట్టాతో ఇంటికి వచ్చిన డాక్టర్ శ్యామలను శాలువాతో సన్మానించి ముందు ముందు ఎలాంటి అవసరం ఉన్న సహాయ సహాకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఉన్నత శిఖరాలకు చేరుకొని పేదలకు సహాయ సహాకారాలు అందించాలని సూచించారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం : ఏపీఎం



**వీపనగండ్ల, ఏప్రిల్ 22 (జనం సాక్షి).** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నేడు యాసంగి వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని మహిళా మండలి సమాఖ్య ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు ఏపీఎం బుచ్చన్న తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో గోవర్ధనగిరి, వీపనగండ్ల, కల్వరాల, సంగినేనిపల్లి, తూముకుంట, బొల్లారం గ్రామాలలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రైవేట్ దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వమే రైతు పండించిన ప్రతి గింజలు కొనుగోలు చేసి రైతు బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజకీయ నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, రైతులు, మహిళా మండలి సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

## ప్రధానోపాధ్యాయునికి ఘనంగా వీడ్కోలు




**వెల్దండ ఏప్రిల్ 22 (జనంసాక్షి)** వెల్దండ మండలం రాచుర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా గత 4 సంవత్సరాల నుండి విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న వెంకట్ రెడ్డిని గ్రామ యువకులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లాల్ యాదవ్, గోకమల్ల క్రాంతి,పడకంటి వెంకటేష్, రామార్జున్, ఖాసిం,వెంకోబ,కృష్ణ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

- కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్క రాజశేఖర్



**వెల్దండ ఏప్రిల్ 22 (జనంసాక్షి)** వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామానికి చెందిన నీలం లక్ష్మీదేవి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందా రు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్క రాజశేఖర్ కల్వకుర్తి శాసనసభ్యులు అయినటువంటి కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 20 వేల రూపాయల చెక్కు ను ఎమ్మెల్యే మంజూరు చేయించారు. మంగళవారం రాజశేఖర్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బాధితురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాలకృష్ణ,యాదయ్య ,ముత్యాలు,యాదయ్య ,బాలకృష్ణ,మహేష్,బాలయ్య,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**బిజినేపల్లి ఏప్రిల్ 22 జనం సాక్షి :** మండల కేంద్రం చెందిన జంగయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగన మోని కిరణ్ ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుమారుణ్ణి పరామర్శించి మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందించి భరోసా కల్పించారు. భవిష్యత్తులో సైతం బాధిత కుటుంబానికి అండగా ఉంటానని అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, వెంకటేష్, శేఖర్, సిద్దుల శివ గ్రామ యువకులు ఉన్నారు.

### కొర్లకుంట గ్రామ యువత చొరవతో

# తాగునీటి సమస్యకు పరిష్కారం

**వీపనగండ్ల, ఏప్రిల్ 23 (జనం సాక్షి)** మండల పరిధిలోని కొర్లకుంట గ్రామ యువకులు ప్రజలు కలిసికట్టుగా గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో తమ గ్రామ సమస్యలను తామే పరిష్కరించుకున్నారు. స్థానికుల వివరాల ప్రకారం గ్రామంలో గత కొన్ని రోజులుగా త్రాగునీరు, మిషన్ భగీరథ తాగునీరు సరఫరా సక్రమంగా లేకపోవడంతో నీళ్లకు ఇబ్బంది పడ్డారు. గ్రామ ప్రజలు అందరు కలిసి తమ ఊరు సమస్యను తామే పరిష్కరించుకుంటామని సంకల్పంతో గ్రామంలోని పురాతన బావిలో ఉన్న నీటిని వాడుకోవాలని ఉద్దేశంతో చింతలచెరువులోని నీళ్ల ట్యాంకు నుండి గ్రామానికి నీరు సరఫరా చేయాలనే సంకల్పంతో ప్రమాదకరమైన బావిలోకి దిగి జమ్మూ పెరిగి ప్రమాదకంగా





మారిన ధైర్యంతో జమ్ము వంటి వ్యర్థాలను తొలగించారు. బావి నుండి నీళ్ల ట్యాంక్‌కు మోటార్ ద్వారా గ్రామానికి నీళ్ల సరఫరా చేయడానికి కృషి చేశారు. అదేవిధంగా ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షాలు గాలులతో గ్రామంలో పురాతన పెద్ద వేప చెట్టు విరిగి రహదారికి అడ్డుపడిందని వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చిన స్పందన లేకపోవడంతో గ్రామ యువకులు కలిసి బీటీ రహదారి పైన అడ్డుగా పడిన చెట్టుకొమ్మలు గొడ్డలితో నరికివేసి రహదారిపైన చెట్టును తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశామని అన్నారు. గ్రామానికి విద్యుత్ సరఫరా లేకపో వడంతో గ్రామ ఎంపీడబ్ల్యూ పాపయ్య విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో విద్యుత్ సమస్య తీరిందని అన్నారు. పాల్గొన్న ఎం నరసింహ, నాయక్, గోపాల్ నాయక్, రవి నాయక్, రాందాస్ నాయక్, పాపయ్యలను గ్రామ ప్రజల అభినందించారు. గ్రామ సమ స్యల పైన స్పందించని అధికారుల పైన జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పడం విశేషం.

## పేకాట శిబిరంపై దాడి ఏడుగురిపై కేసు నమోదు

**బిజినేపల్లి ఏప్రిల్ 22 జనం సాక్షి :** మండల కేం ద్రంలోని ఓఇంట్లో పేకాట ఆడుతున్నారని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట శిబిరంపై దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ కె.శ్రీనివాస్ తెలిపారు. ఎస్ఐ కె.శ్రీనివాస్ మంగళవారం తెలిపిన వివరాల మేరకు సోమవారం రాత్రి బిజినేపల్లి గ్రామంలోని నాగరాజు అనే వ్యక్తి ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిని సమాచారం మేరకు దాడి చేయగా నాగరాజుతో పాటు మరో ఆరుగురు కరిముల్లా బేగ్, శ్రీను, శ్రీకాంత్, అం జనేయులు, అనిల్, సూరిలతో పాటు వారి నుంచి రూ.13,700 నగదు, 7 సెల్ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### ఇంటర్ ఫలితాల్లో

## సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**జడ్చర్ల, ఏప్రిల్ 22 (జనం సాక్షి):** మంగళవారం ప్రకటించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్ష ఫలితాలలో జడ్చర్ల ప్రభుత్వ కో ఎడ్యుకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎం. పురుషోత్తం 966/1000 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఉస్ర ఫాతిమా 456/470 సాధించి కళాశాలకు గుర్తింపు తెచ్చారు. కళాశాల నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం 283 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 126 మంది, ద్వితీయ సంవత్సరం 162 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 108 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్ తెలిపారు. వీరితో పాటు ఇతర గ్రూపులలో విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 44.52 శాతం, ద్వితీయ ద్వితీయ సంవత్సరం 66.67 శాతం ఉత్తీర్ణత సాధించి కాలేజీకి, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి అభినందించారు





## ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)** ఇంటర్ ఫలితాల్లో శ్రీరంగాపూర్ మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. బైపిసి సెకండియర్‌లో ఎం శ్రీవిద్య 946, ఎంపీసీ సెకండియర్‌లో శారద 819, సీసీ సెకండియర్ పి మోహన్ 650, హెచ్ఇఈ సి రాజేశ్వరి 605 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. మొదటి సంవత్సరంలో బైపిసి అనూష 363,సీఈ సీ ఎం పార్వతి 378,హెచ్ ఈ సి మహమ్మదున్నిసా 432, మొదటి సంవత్సరంలో మొత్తము పరీక్షలు రాసిన విద్యార్థిని విద్యార్థులు 35 మంది అందుట్లో ఉత్తీర్ణత సాధించిన వారు 31 పర్సంటేజ్ 88.5 % సెకండ్ ఇయర్ పరీక్ష హాజరైన వారు 39 ఉత్తీర్ణత సాధించిన వారు 37 పర్సంటేజ్ 94.8 % విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ వినోద్ కుమార్ రెడ్డి, లెక్చరర్స్ జే కురుమూర్తి, బృందము శుభాకాంక్షలు తెలియజేశారు.



## మృతి చెందిన వినోద్ ఇంటర్ పాస్

**మల్దకల్ ఏప్రిల్ 22(జనంసాక్షి)** మండలంలోని మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన ఈరన్న కుమారుడు వినోద్ ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు. ఫెయిల్ అయితనని ముందుగానే పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకుని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఇంటర్ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల కావడంతో ఈ పరీక్షలలో బోయ వినోద్ ఇంటర్ పాస్ అయినట్లు గ్రామస్తులు తెలిపారు. గద్వాల ఎం ఏ ఎల్ డి ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రాశారు.



# ఏకరూప దుస్తులు సిద్ధం చేయాలి

- అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు

**మల్దకల్ ఏప్రిల్ 22(జనంసాక్షి)**
బడులు తెరిచే నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించి సిద్ధంగా ఉంచాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ నరసింహ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒకటో తరగతి ఐదో తరగతి వరకు విద్యార్థులకు నిక్కర్లతో పాటు అంగీలు కుట్టాలని, ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు పాయింట్స్ సిద్ధంగా ఉంచాలని ఆయన మహిళా సంఘాలకు సూచించారు. ఒక్కొక్క విద్యార్థికి 75 రూపాయలు చొప్పున కుట్టుకూలీ ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటికే మహిళా సంఘాల సభ్యులకు బట్టలు పంపించడం జరిగిందన్నారు.మహిళా సంఘాల సభ్యులుగా ఉండి లోన్లు తీసుకు వారు మరణిస్తే రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా లోను మాఫీ జరుగుతుంది అన్నారు. ఆ మహిళా సంఘాల సభ్యురాలు ఉంటే ప్రమాదవశాత్తున మరణించిన,అంగవైకల్యం పొందిన 10 లక్షల రూపాయలు బీమా డబ్బులను చెల్లిస్తామన్నారు. మామూలు అంగవైకల్యం పొందితే 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. ఈ



బీమా పథకం గత నెల 24 నుండి అమలులోకి రావడం జరిగిందని,ఈ భీమా పథకాలపై గ్రామాలలో మహిళా సంఘాలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలన్నారు.అడిషనల్ కలెక్టర్ వెంట ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి,ఏపిఎం నరహరి ఏపీవో సుజాత, సీసీలు తదితరులు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వి రజని



**పెబ్బేరు ఏప్రిల్ 22 (జనం సాక్షి)**
పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు. మంగళవారం పెబ్బేరు మండల కేంద్రంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరిత్రి దినోత్సవం గురించి వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కను నాటి ఆ మొక్కకు ధరణి అని నామకరణం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి ఉత్తరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

- జడ్‌పి సిఇఓ శైలజ



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 22, (జనం సాక్షి):**
ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంకితభావంతో కృషి చేద్దామని సీఇఓ శైలజ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సింగారంలో నారాయణపేట ఐసిడిఎస్ ప్రజాక్ట్ ఆధ్వర్యంలో జరిగిన పోషన్ పక్షం సంబరాలు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. నారాయణపేట ప్రజాక్ట్‌లోని అంగన్ వాడి టీచర్లు మంగళవారం పోషణ పక్వాడ్, పోషణ పక్షంలో భాగంగా తల్లులకు పౌష్టికాహారం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ వెంకటమ్మ మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను గర్భిణీ, బాలింతలు, తల్లులు వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనానికి సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని వివరించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసన చేయడం జరిగిందని వెల్లడించారు. ఎత్తు, బరువు, జబ్బ చుట్టు కొలత తీసుకోవాలని సీడీపీఓ వెంకటమ్మ సూచించారు.ఈ కార్యక్రమంలో డి డబ్ల్ ఓ జయ డిప్యూటీ డి ఎం ఎహెచ్ ఓ శైలజ సీడీ పీ ఓ వెంకటమ్మ మెడికల్ ఆఫీసర్ ప్రభావతి సూపర్ వేజర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో కెజిబివి విద్యార్థుల ప్రతిభ

**కృష్ణ, ఏప్రిల్ 22 (జనం సాక్షి):**
కృష్ణ మండల పరిధిలోని కేజీబివి జూనియర్ కాలేజి విద్యార్థులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో అసమాన ప్రతిభ కనబరిచారు. ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారు. మొదటి సంవత్సరంలో 89.39 శాతం, సెకండ్ ఇయర్‌లో పి కీర్తన బైపిసిలో 963 మార్కులు,నిఖిత ఎంపిసిలో 933 మార్కులు సాధించి సత్తాచాటారు. మొదటి సంవత్సరంలో రిషిత ఎంపిసి లో 445 మార్కులు, శేశి కీర్తి బైపీసిలో 424 మార్కులు సాధించారు. విద్యార్థులను అధ్యాపక బృందం, శాలిని, మండల విద్యాధికారి నిజముద్దీన్ తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు.



# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



- పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి

**ఉర్కొండ, ఏప్రిల్ 22,(జనం సాక్షి) :**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర2320రూపాయలు పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం రోజు ఊరుకొండ మండల కేంద్రంలో పిఎసిఎస్ గోదాం వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలోజిల్లా సహకార శాఖ అధికారులు శ్రీనివాసులు. ఉర్కొండ మండల వ్యవసాయ అధికారి దీప్తి, సీఈఓ జి.వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు వెంకటయ్య, ఫరీద్, ఉర్కొండపేట దేవాలయ చైర్మన్ నారెడ్డి సత్యనారాయణ రెడ్డి ,మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు

# పాఠశాల బలోపేతంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం




- మండల విద్య అధికారిని మంజుల దేవి

**జడ్చర్ల, ఏప్రిల్ 22 (జనం సాక్షి):**
ప్రభుత్వ పాఠశాలల బలోపేతల్లో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మండల విద్యాధికారిని మంజులాదేవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన స్కూల్ అసిస్టెంట్ డాక్టర్ అబ్దుల్ బారి పదవి విరమణ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు పాత్రపై సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారిని మంజుల దేవి, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంజులాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలను మెరుగుపరచడం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనది. ఉపాధ్యాయులు కేవలం బోధనా కార్యకలాపాలకు మాత్రమే పరిమితంకాకుండా, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక విలువల అభివృద్ధికి మార్గదర్శకులవుగా ఉండాలని సూచించారు. ఎన్.ఐ.ఎన్ సైంటిస్ట్ డాక్టర్ మధుసూదనా చారి మాట్లాడుతూ విద్యా ప్రమాణాల అమలులో ఉపాధ్యాయులు చురుకైన పాత్రను పోషించా లన్నారు. గ్రామీణ, పట్టణ పాఠశాలల మధ్య గల అసమానతలను తొలగించడంలో ఉపాధ్యాయులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల హాజరు పెంపు, అర్ధ్వాతా పరీక్షల విజయ శాతం మెరుగుదల, ఆచరణాత్మక బోధన విధానాల అమలు ఇలా అనేక రంగాలలో ఉపాధ్యాయుల కృషి కారణంగా ప్రభుత్వ పాఠశాలలు సమాజ విశ్వాసాన్ని తిరిగి పొందుతున్నాయి అని అన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల మౌలిక వసతులు పెంచుతూ సెమీ గురుకులాలుగా మాదిరిగా ఉదయం అల్పాహారం ఇవ్వాలన్నారు. ఈ నెలలో రిటైర్మెంట్ అవుతున్న అబ్దుల్ బారిని ఘనంగా సన్మానించారు. బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కల్పదర్శి చైతన్య, గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు గోవింద నాయక్, హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అనంతప్ప, స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తాహేర్, తపస్ జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్, ఎస్.ఎల్.టీ.ఏ అధ్యక్షులు సురేంద్రనాథ్, రూప్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, పి.ఆర్.టి.యు అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, రాజశేఖర్ రెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్షులు కారంగి కృష్ణ, తపస్ మండల అధ్యక్షులు మధు గౌడ్, ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు మల్లన్న, నార్య, కృష్ణ నాయక్, ప్రధానోపాధ్యాయులు యుగంధర్, చంద్రకళ, మల్లయ్య, ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయులు, మండల వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడిఓ



**ఉర్కొండ, ఏప్రిల్ 22, (జనం సాక్షి) :**
ఊర్కొండ గ్రామ పరిధిలో రైతు పొలాల్లో భూమి చదును పనులను ఎంపిడిఓ కృష్ణయ్య మంగళశారం సందర్శించి పరిశీలించారు. కూలీలకు వేసవిలో తాగునీరు, షేడ్ నెట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్స్ పని ప్రదేశంలో తప్పకుండ ఏర్పాటు చేయుటకు సంబంధిత పంచాయతీ కార్యదర్శికి ఎంపీడీవో సూచించారు. అలాగే జాబ్ కార్డ్స్ తప్పనిసరిగా పని ప్రదేశానికి తీసుకొని రావాలని, హాజరు వేయించుకోవాలని, కొలతల ప్రకారం పనిచేస్తే రోజుకు రూ. 307/- లు కూలీ వస్తుందని కూలీలకు అవగాహన కల్పించారు. తదుపరి బొమ్మరాసిపల్లి గ్రామంలో రైతు వేదికయందు వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, నర్సరీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సింహా( ఏ పీ ఓ), సంతోష్(ఎపిఎం), పంచాయతీ కార్యదర్శులు రామస్వామి, శ్రీనివాసులు, ప్రమోద్ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# జడ్పీ పాఠశాలలో ధరిత్రి దినోత్సవం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, (జనం సాక్షి):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో ధరిత్రి దినోత్సవం నిర్వహించుకొని విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ ప్రజలంతా ధరిత్రిని రక్షించుకునేందుకు తమవంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారులు హెచ్ భాను ప్రకాష్ శశిరేఖ నిర్మల లక్ష్మణ్ నరసింహ శ్రీదేవి మంగళ సాయి కిరణ్ వెంకటేష్ పాల్గొన్నారు.





- మండల విద్యాధికారి రాజునాయక్
- మొకల్లబాద్ పాఠశాల హెచ్ఎం పెంటయ్య పదవిరమణ

# శేష జీవితంలోనూ ఆరోగ్యంగా ఉండాలి

**మహమ్మదాబాద్ ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
మండల పరిధిలో మొకల్ల బాద్ గ్రామంలో పదవి రమణ అనంతరం శేష జీవితం కూడా ఆరోగ్యంగా ఉండాలని మండల విద్యాధికారి రాజునాయక్ తెలిపారు. పాఠశాల బాలరాజ్ హెచ్ఎం ఆధ్వర్యంలో మంగళవారం మొకల్లబాద్ పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడు పెంటయ్య పదవిరమణ కార్యక్రమం సందర్భంగా ఆయన దంపతులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా ఎంతో కాలం ఎంతో మంది విద్యార్థులకు తన దగ్గర ఉన్న విద్యను బోధించి ప్రతిభవంతులను చేసిన ఘనత ఉపాధ్యాయలేదేనని తెలిపారు. ఈసందర్భంగా ఆయన పనిచేసిన పాఠశాలలో నుండి ఎంతోమంది ఉపాధ్యాయులు వచ్చి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా శాఖ అధ్యక్షుడు జి మధుమోహన్యా దవ్,ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి,ఎంఎన్ఈవో సురేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.నారాయణ,జిహెచ్ఎం వెంకటేశ్వర్లు,రాష్ట్ర అసోసిమెంట్ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి,చంద్రకాంత్,భీమ్ రెడ్డి,విజయనందరెడ్డి, పొట్టి శ్రీను,శ్రీనివాస్ రెడ్డి,ఖాదర్,రాములు, అయ్యా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కెజిబివిలో 99 శాతం ఉత్తీర్ణత

-ప్రత్యేకంగా అభినందించిన ఎస్ఓ జ్యోతి

**మానవపాడు, ఏప్రిల్ 22 (జనం సాక్షి:** మానవ–పాడులోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో 99% ఉత్తీర్ణత సాధించారని కళాశాల ఎస్ఓ జ్యోతి మంగళవారం తెలిపారు. ఎంపి హెచ్ డబ్ల్యు గ్రూపులో ఉషారాణి 463 నుంచి కళాశాల టాపర్ గా నిలిచిందని తెలిపారు. సీఈసీ తులసి 869, జయశ్రీ 820 మార్కులు సాధించారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణత శాతం తీసుకొచ్చారని కళాశాల అధ్యాపకులు అందరూ హర్ష వ్యక్తం చేశారు.



# ఇంటర్ ఫలితాల్లో తిమ్మాయపల్లి విద్యార్థి స్టేట్ ఫస్ట్




ఎంపీసీ గ్రూపులో 468 మార్కులు సాధించిన చల్లారం రాజశేఖర్ రెడ్డి

**నంగునూరు ఏప్రిల్ 22(జనం సాక్షి)**
మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన చల్లారం నవిత– మల్లారెడ్డి దంపతుల కుమారుడైన చల్లారం రాజశేఖర్ రెడ్డి ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు 468 మార్కులు పొంది రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకును సాధించాడు. కరీంనగర్ లోని ఎస్ వి జె సి కాలేజ్ లో చదువుతున్న విద్యార్థి వారి తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను గుర్తించి, శ్రమించి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించాడు. విద్యార్థి చల్లారం రాజశేఖర్ రెడ్డి తల్లిదండ్రులు నవిత -మల్లారెడ్డిలు వ్యవసాయం చేస్తూ, కూరగాయల పండిస్తూ సిద్దిపేటలో అమ్ముతూ క ష్టపడి పిల్లల్ని చదివించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**వీపనగండ్ల, ఏప్రిల్ 23 (జనం సాక్షి )**



ఇంటర్మీడియట్ ఫలితాలలో వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ భద్రసేన్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగం నుండి 29 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 28 మంది విద్యార్థులు, బైపీసీ నుండి 15 మంది విద్యార్థులు వ్రాయగా 13 మంది, సీసీ నుండి 23 మంది పరీక్ష రాయగా 17 మంది విద్యార్థులతో 85.56 % శాతం ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం నుండి మొత్తం 63 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 54 మంది విద్యార్థులు 85.71 % శాతంతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగం నుండి భానుప్రియ 838, ప్రశాంతి 837 మార్కులతో ప్రథమ, ద్వితీయ స్థానం, బైపిసి విభాగం నుండి హారిక 793, ధరణి 791 ప్రథమ ద్వితీయ స్థానాలు, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ప్రహర్షిని 463 గౌతమ్ 443, బైపీసీ విభాగంలో మహేశ్వరి 389, రజిత 386 మార్కులతో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించారని తెలిపారు.

# చంద్రాయన్ పల్లిలో వీరాంజనేయ స్వామి బ్రహ్మోత్సవం

**చారకొండ, ఏప్రిల్ 22(జనం సాక్షి)**



మండ లంలోని చంద్రాయన్ పల్లి లో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తాసిల్దార్ సునీత పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవ అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం అన్నదాతలు గంగిడి పుల్లారెడ్డి కమలమ్మ దంపతులు,గంగిడి శ్రీనివాసరెడ్డి శ్వేత దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని పల్లకిలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకులు దేరం లక్ష్మణ్ శర్మ కళ్యాణం నిర్వహించారు. శ్రీ వీరాంజనేయ దేవస్థాన కమిటీ చైర్మన్ సందడి సీతారాం రెడ్డి,సహాయ చైర్మన్ గంగిడి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు కొండల్,శేఖర్ రెడ్డి, రామ్ రెడ్డి,బాదగొని రామకృష్ణ,గ్రామ పెద్దలు బాధగోని సాంబయ్య గౌడ్, అప్పల శేఖర్ గౌడ్,అంజయ్య,నారయ్య, గడ్డమీది రామస్వామి,జూలూరి నరసింహ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదుకై ముందస్తు బడిబాట



**చేర్యాల ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** మండలంలోని కడవేర్గు గ్రామంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ముందస్తు బడిబాట కరపత్రాన్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి.ఎన్ చంద్రశేఖర రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాసం ఉమారాణి మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్కిల్ డెవలప్మెంట్ లాంటి వినూత్న కార్యక్రమాలు రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్న తరుణంలో గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాసం ఉమారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వినూత్నమైన కార్యక్రమాలను రూపొందించడంతోపాటు, నాణ్యమైన గుణాత్మక విద్యను అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యను అందించడం ద్వారా పిల్లల సర్వతో ముఖాభివృద్ధి కొరకు కృషి జరుగుతుందని, తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను మన ఊరిలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, అరుణ, మమత,రామకృష్ణ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎ. ఇంద్రసేనారెడ్డి, జి.బుచ్చయ్య, బి.అజయ్ కుమార్, వి.వేణుగోపాల్, కె.ప్రశాంత్ కుమార్, సిఆర్పి యం.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# 29న ఇసుక వేలం పాట

**పెబ్బేరు ఏప్రిల్ 22 (జనం సాక్షి)**
పెబ్బేరు మండల పరిధిలోని కృష్ణానది సమీపంలో ఈ నెల 15న ఇసుకరీచులపై ఎస్సై యుగంధర్ రెడ్డి ఆర్ఐ రాఘవేంద్రరావు అకస్మిక తనిఖీలు చేసి సీట్ చేశారు. సుమారు 75 ట్రాక్టర్ల ఇసుక ఉన్నట్లు తాసిల్దార్ దామెర లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.. ప్రభుత్వ శాఖ పరిధిలో మైనింగ్ శాఖ ఈనెల 29 నిర్వహించే వేలంపాటలు ఆసక్తి కలిగిన వారు పాల్గొనాలని కోరారు. క్యూబిక్ మీటర్ 600, సుమారు ఒక ట్రాక్టర్ ఇసుక 1800 రూ, తరలించడానికి ప్రభుత్వం అనుమతి ఉంది.



# ఇంటర్ ఫలితాలలో ఉజ్వల విద్యార్థుల ప్రతిభ

- స్టేట్ ర్యాంకు సాధించిన ఉజ్వల విద్యార్థిని




**సదాశివపేట ఏప్రిల్ 22(జనం సాక్షి)**
ఇంటర్ ఫలితాలలో సదాశివపేటలో ఉజ్వల జూనియర్ కళాశాల విద్యార్థిని అఫ్రబేగం జూనియర్ ఇంటర్ మొదటి సంవత్సరం సిఈసి లో 500 మార్కులకు 489 సాధించి స్టేట్ 5వ ర్యాంకు, టౌన్ ఫస్ట్ ర్యాంక్ సాధించి చరిత్ర సృష్టించింది. అదేవిధంగా సీనియర్ ఇంటర్ బైపిసి సెకండ్ ఇయర్‌లో నేహా ఫిర్దోస్ 985 మార్కులతో టౌన్ ఫస్ట్ ర్యాంకు ఎంపీసీ లో మొమీనా బేగం 950 మార్కులతో టౌన్ ఫస్టు సిఈసిలో అక్షిత 939 మార్కులతో టౌన్ ఫస్ట్ ర్యాంకును సాధించారు. దీంతో కళాశాల ఆవరణలో టపాకులు పేల్చి స్వీట్స్ పంచారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థు లను వారి తల్లిదండ్రులను శాలువాలతో కళాశాల యాజమాన్యం సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని మూడు గ్రూపు ల్లోను కూడా ఉజ్వల విద్యార్థులే టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించడం కళాశాలకే గర్వకా రణమని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, కరస్పాండెంట్ పోల వెంకటేశం, డైరెక్టర్లు ముద్దా నాగనాథ్, రఘువర్ధన్ రెడ్డి, లెక్చరర్లు నరేష్, సంగ మేశ్వర్ రెడ్డి, రాజు, మమత పాల్గొన్నారు.

# అర్హులైన వారికి వారసత్వ భూమి పట్ట మార్పిడి

- తాహసిల్దార్ బి. అశోక్

**కొండాపూర్ ఏప్రిల్ 22 (జనం సాక్షి) :**



అర్హులైన ప్రతి రైతుకు వారసత్వ భూమి పట్టా మార్పిడి చేసి పాసు బుక్కు ఇవ్వడం జరుగు తుందని కొండా పూర్ తహసిల్దార్ బి. అశోక్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన భూభారతి చట్టం అమలు అయినా తరుణంలో వారసత్వ పౌతి మార్పిడి కొరకు అర్జి పెట్టుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి మండలంలోని గంగారం, కోనాపూర్, గారకుర్తి గ్రామాలకు వారసత్వ పట్టా భూమి మార్పిడి కొరకు అప్లికేషన్ పెట్టుకున్న ఆర్జిదారుల వద్దకు మండల తహసిల్దార్ వెళ్లి బాధితులను కలిసి పూర్తిస్థాయిలో పరిశీలన చేసి మండల తాసిల్దార్ కార్యాలయంలో వారసత్వ భూమి పట్ట మార్పిడికి తక్షణ పాస్ బుక్ అర్హులైన వారికి ఇవ్వడం జరిగింది. మండలంలో వారసత్వ పంచనామను ఆర్ఐ చేయాల్సినటువంటి పని మండలంలో గతంలో ఉన్నటువంటి ఆర్ఐ చట్టపరమైన వారసత్వ ధ్రువీకరణ పత్రం తప్పుడు పంచనామా నివేదిక ఇవ్వడం వలన బాధితులు కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో విచారణ చేసిన కలెక్టర్ ఆర్ఐనీ సస్పెన్షన్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మండలంలో ఆర్ఐ లేకపోయినా మండల తాహసిల్దార్ పూర్తిస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి. బాధితులు వద్దకు వెళ్లి పంచనామ చేసి పట్టా పాస్ బుక్ ఇవ్వడంతో అర్జి దారులు మా పనులను మా వద్దకే వచ్చి పంచనామ చేసి తాహ సిల్దార్ కార్యాలయంలో పాస్ బుక్ ఇవ్వడంతో అర్జీదారులు ఆనందం వ్యక్తం చేశారు.



## శ్రీనివాస పద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 22(జనంసాక్షి):**
ఇంటర్మీడియట్ ఫలితాలలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస పద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను డి కళ్యాణి 987 హాల్ టికెట్ నం.2555204429, విశాల్ జెన 987 హాల్ టికెట్ నం.2555204757, సందు శ్రీవిద్య 984 హాల్ టికెట్ నం. 2555204514, జి.పల్లవి 983 హాల్ టికెట్ నం. 2555204122,సనా 974,వి. గణేష్ 944, ఎస్.అశోక్ గౌడ్ 929,కె.పూజిత 901 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో షరీష్ట అఫ్రీన్-919 హాల్ టికెట్ నం.2555204404, నాగలక్ష్మి 912 మార్కులు, సిఈసి విభాగంలో జవేరియా తబసుం 891 హాల్ టికెట్ నం. 2555204393 900 మార్కులకు పైగా 20 మంది విద్యార్థులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను 461 మార్కులతో జె.అఖిల హాల్ టికెట్ నం.2555105903,ఎన్.జోష్న 457, ఆయేషా సుల్తాన 457, టి.క్రిష్ణవేణి 455, ఐ.కుమారస్వామి 455, డి.సింధు 453, ఎం.స్రృజన 452,జి.అంజలి 443, బి.బాలు 443. ఎండి.ఐఖాన్ 438, ఎస్.గంగాధర్ 429, భరత్ 426, లావణ్య 419, షేక్ అబ్దుల్ మాలిక్ 417, లిఖిత్ 410, ధరణి 407, బి. మాధవి 405, బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 400 మార్కులతో కె. అక్షిత హాల్ టికెట్ నం. 2555104913, సీఈసీ విభాగంలో 500 మార్కులకు గాను 461 మార్కులతో ఎన్. నిహారిక హాల్ టికెట్ నం. 2555104333 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె మురళీధర్ రావు మాట్లాడుతూ నాడైనా, నేడైనా, ఏనాడైనా జిల్లా అయిన, స్టేట్ అయిన శ్రీనివాస పద్మావతిదే అగ్రస్థానం అని అన్నారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం అభినందించారు. కళాశాలకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఇంటర్‌లో ఉద్యోగి కుమారుడు ఫస్ట్ ర్యాంక్



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 22 (జనంసాక్షి న్యూస్):** సమాచార పౌర సంబంధాల శాఖ గద్వాలలో పనిచేసే ఉద్యోగి ఎండి అబ్దుల్ జావిద్ కుమారుడు మహమ్మద్ ఉనైజ్ జాక్వాన్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 982/1000 మార్కులు సాధించి ఫస్ట్ ర్యాంక్ రావడం జరిగింది. ఉనైజ్ జాక్వాన్ ఫస్ట్ ర్యాంక్ రావడం పట్ల డిపిఆర్ఓ రఫీ యుద్దీన్, సిబ్బంది, మీడియా మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో ఆంథోనిస్ విద్యార్థుల ప్రభంజనం

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 22(జనం సాక్షి)**



ఇంటర్ ఫలితాలలో సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినిలు ప్రభంజనం సృష్టించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలకు కళాశాల డైరెక్టర్ ఈ ల.సాల్మన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఈ. జ్యోతి రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైపిసి సెకండ్ ఇయర్ విభాగంలో జైనబ్ ఫాతిమా,1000 కి గాను 991, ఎం. శిరీష 1000 గాను 990, ఎంపీసీ సెకండ్ ఇయర్ విభాగంలో జి. నందిని 1000 కి గాను 989, సయ్యదా మిన్ హజ్ నజ్ నిన్, 1000 కి గాను 989, సెకండ్ ఇయర్ సిఈసి విభాగంలో ఆయుశ్రీ చౌదరి 1000 కి గాను 957, సెకండ్ ఇయర్ ఎం ఈ సి విభాగంలో ఆయేషా జబీన్ 1000 కి గాను 957 మార్కులు వచ్చాయని తెలిపారు. ప్రథమ సంవత్సరంలో బైపిసి విభాగంలో కే. నందిని 440కి గాను 435, ఎం. డింపల్ 440 కి గాను 434, టి. మౌనిక 1000 కి గాను 434. ఎంపీసీ మొదటి సంవత్సరం విభాగంలో ఎం. రమాదేవి 470 కి గాను 463, ఏ. శ్రీనిధి 470 కి గాను 461.,సీఈసీ విభాగంలో జోహా తాజ్ మిన్, 500 లకు గాను 475, ఎం ఈ సి విభాగంలో ఎన్. పావని 500 లకు గాను 471 మార్కులు సాధించాలని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారి విజయానికి సహకరించిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు.

## పాఠశాల్లోని పారిశుద్ధ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి : సిఐటియు



**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు పెండింగ్లో ఉన్న 6 నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేరు నరసింహ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వం పారిశుధ్య కార్మికులను నియమించిందని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న సమయంలోనే అకౌంట్ నెంబర్లు సరిగా లేవని చెక్ బుక్కులు లేవని పేర్లు తప్పుగా పడ్డాయని వంటి అనేక రకాల కారణాలతో కార్మికుల వేతనాలు ఆలస్యంగా తీసుకున్నారని అన్నారు. ఈనెల 24 నుండి ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ప్రకటించిందని దీనివల్ల కార్మికులు వేతనాల కోసం మరిన్ని ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా కార్మికులకు ఇచ్చే వేతనాలు మహిళా సంఘాల ద్వారా కాకుండా నేరుగా కార్మికుల ఖాతాలో జమ చేయకపోవడం వల్ల కార్మికులు సకాలంలో వేతనాలు అందడం లేదు అన్ని పెండింగ్‌లో ఉన్న 6నెలల వేతనాలు విడుదల చేసి కార్మికుల ఖాతాలో నేరుగా జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో గీతాంజలి కళాశాల విద్యార్థుల విజయ ధంకా






**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో న్యూస్, ఏప్రిల్ 22(జనంసాక్షి):**
ఇంటర్మీడియట్ ఫలితాలలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులతో విజయ ధంకా మోగించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సైదమఫ్రీన్ కు 470 మార్కులకు గాను 466 మార్కులు, కె. భవ్య శ్రీ 464, ఈ. శివాని 460 మార్కులు, ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో ఎస్. లిఖితకు 440 మార్కులకు గాను 436 మార్కులు, ఎం. మానస 433, ఎస్. సృజన 430 మార్కులు, ప్రథమ సంవత్సరం సిఇసి విభాగంలో ఎం.అశోక్ కు 500 మార్కులకు గాను 447 మార్కులు,జి. నందు 446,పి.అనిల్ 444 మార్కులు.సెకండ్ ఇయర్ ఎంపిసి విభాగంలో వి.కృష్ణవేణికి 1000 మార్కులకు గాను 992 మార్కులు, పి.సాత్విక 988, కె.మణీష 987మార్కులు.సెకండ్ ఇయర్ బై పీసీ విభాగంలో ఎన్.రాజేశ్వరి కి 1000 మార్కులకు గాను 990 ,సి.భవ్య 988, ఎ.సాయి చంధన 972 మార్కులు. సెకండ్ ఇయర్ సిఈసి విభాగంలో సాయిరాం కు 1000 మార్కులకు గాను 967 ,ఎస్.శివ కుమార్ కు 926 మార్కులు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శరత్ కుమార్ మాట్లాడుతూ మా కళాశాలను స్థాపించిన అతికొద్ది సంవత్సరాలలో ప్రతి సంవత్సరం మా విద్యార్థులు విద్యాడంకా మోగిస్తూనే ఉన్నారని తెలిపారు. మా కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా హాస్టల్ సదుపాయం కలదని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో అదనపు తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యతో పాటు పర్సనాలిటీ డెవలప్మెంట్ కొరకు శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు.

**కళాశాల ద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే**
ఇంటర్ ఫలితాల్లో జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించిన గీతాంజలి కళాశాల విద్యార్థులకు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని అన్నారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ర్యాంకులు సాధించేటట్లు బోధించిన అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మాజీ కౌన్సిలర్ తీగల సునేంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్, డైరెక్టర్, కరెస్పాండంట్,లెక్చరర్‌లు, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని విభాగాలను సామూహికంగా నిర్వహించడం గొప్ప విషయం

**పాలమూరు యూనివర్సిటీ పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ కె.రాజ్ కుమార్**

**పాలెం అటానమస్ డిగ్రీ కళాశాలలో విజయవంతమైన జాతీయ సెమినార్**



**బిజినేపల్లి, ఏప్రిల్ 22 జనం సాక్షి**
అన్ని విభాగాలను సామూహికంగా నిర్వహించడం గొప్ప విషయమని పాలమూరు యూనివర్సిటీ పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ కె రాజకుమార్ అన్నారు. బిజినపల్లి మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల (ఎ)లో కళాశాల ప్రిన్సిపల్ సెమినార్ కన్వీనర్ డాక్టర్ పి రాములు అధ్యక్షతన ఒక్క రోజు జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ శాస్త్రీయ విభాగంలో లెక్కింపు నకు సంబంధించిన గణిత, భౌతిక, రసాయన మరియు విజ్ఞాన శాస్త్రాల అంతర్లీన ఛేదనములకు సంబంధించిన అంశాలపై పలువురు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సావనీర్ విడుదల చేశారు. ఈ సెమినార్‌కు తెలంగాణలోని వివిధ కళాశాలల నుండి 36 మంది అధ్యాపకులు, విద్యార్థులు, ఆన్ లైన్ లో 42 మంది, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు 120 మంది హాజరయ్యారు. ఈ సెమినార్‌కు ముఖ్యఅతిథిగా వచ్చిన పాలమూరు యూనివర్సిటీ పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ కె రాజ్ కుమార్ సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్(ఎఐ) మిషన్ లెర్నింగ్,కామర్స్ వంటి కోర్సులు తీసుకువచ్చి కళాశాలను అభివృద్ధి వైపు తీసుకెల్ల గలరని సూచించారు. ఈ కళాశాల లైబ్రరీ,ఇతర వనరులు అత్యద్భుతంగా ఉన్నాయని విద్యార్థులు అన్ని వసతులను వినియోగించుకొని మంచి భవిష్యత్తుకై ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమ ప్రారంభ ఉపన్యాసంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ ఈ సెమినార్‌ను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిధులతో నిర్వహించినట్లు తెలిపారు. సెమినార్ ముగింపు కార్యక్రమంలో ఎంవిఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె పద్మావతి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గతంలో పాలెం డిగ్రీ కళాశాలలో చదువుకునేందుకు సీటు దొరకడమే గగనంగా ఉండేదని గుర్తు చేశారు. ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఎంతోమంది విద్యార్థులు విదేశాలలో సైతం స్థిరపడ్డారని కళాశాల గొప్పతనాన్ని కొనియాడారు. కళాశాల అభివృద్ధికి అధ్యా పకులు విద్యార్థులు కూడా భాగస్వాములు అవ్వాలని తెలిపారు.అనంతరం సెమినార్‌కు వచ్చిన అతిథులకు శాలువాలు కప్పి మెమెంటోలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ డాక్టర్ వర్గాల శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, శివ, డాక్టర్ రాధాకుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, రవికుమార్, ప్రకాష్ బాబు, యాదగిరి, రమేష్, మనోజ్ కుమార్, ప్రవళిత, రమ్య, అధ్యాపకేతర బృందం సీనియర్ అసిస్టెంట్ కవిత,అక్బర్, కురుమయ్య, బాలస్వామి, నగేష్ విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

## మొుదటి సంవత్సరంలో 21 శాతం, రెండో సంవత్సరంలో 82 శాతం ఉత్తీర్ణత



**మల్దకల్ ఏప్రిల్ 22(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి కృష్ణ,అధ్యాపక బృందం వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరంలో 93 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 76 మంది పాసై 82 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. మొదటి సంవత్సరంలో 21 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ద్వితీయ సంవత్సరంలో కళాశాలటాపర్ విశాలాక్షి బైపీసీ విభాగంలో 912 మార్కులు సాధించింది. ఎంపీసీ విభాగంలో కళాశాల టాపర్గా 761 మార్కులు సాధించి వైశాలి మొదటి స్థానంలో నిలిచినట్లు,సిఇసి విభాగంలో సరిత 806 మార్కులు సాధించి మొదటి స్థానంలో ఉన్నట్టు వారు తెలిపారు. మొదటి సంవత్సరం ఫలితాల విషయానికొస్తే కళాశాల టాపర్‌గా పుష్పావతి 357 మార్కులతో బైపీసీ విభాగంలో మొదటి స్థానంలో ఉన్నట్లు,ఎంపీసీ విభాగంలో శివప్రసాద్ గౌడ్ 333 మార్కులతో మొదటి స్థానంలో,సీఈసీ విభాగంలో నవీన్ 260 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించినట్లు తెలిపారు. అధ్యాపక బృందం రామాంజనేయులు గౌడ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు రోల్ మోడల్‌గా ఉండాలి



**మల్దకల్ ఏప్రిల్ 22(జనంసాక్షి)**
ఉపాధ్యాయులు రోల్ మోడల్‌గా ఉండాలని జోగుళాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ)నర్సింగరావు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు సమాజానికి రోల్ మోడల్గా ఉండాలని తెలిపారు. ఇటీవల ఏర్పాటుచేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ,సైన్స్ లాబరేటరీను, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును,లైబ్రరీని,ఏ ఎక్స్ఎల్ ఏ ఐ ల్యాబ్ కంప్యూటర్ ల్యాబ్‌ను ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తయారుచేసిన వివిధ టీచింగ్ లెర్నింగ్ మెటీరి యల్ ను పరిశీలించారు. మన ఊరు మన బడి కార్యక్రమ ంలో అసంపూర్తిగా మిగిలిపోయిన పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులతో సంభాషిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే వరకు విద్యార్థి దశలో కసి ,పట్టుదలతో చదవాలని కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు సురేష్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుజాత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులు రాజేశ్వర్ రెడ్డి,సుజాత,శుభ,వరలక్ష్మి, నాగేశ్వరరావు, లోకేశ్వరి, ప్రదీప్ నాగరాజు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో బర్రెలు మృతి



**జిన్నారం ఏప్రిల్ 22(జనంసాక్షి)**
గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన రైతు కోర్వత్తి కృష్ణకు చెందిన రెండు బర్రెలు మంగళవారం సాయంత్రం సంభవించిన పిడుగుపాటుతో మృతి చెందాయి. ఈ బర్రెలు రెండూ గర్భవతులని, తమపై ఉన్న ఆశలు ఒక్కసారిగా తుడిచిపెట్టుకుపోయినట్టు భావోద్వేగంగా తెలిపారు. ఈ ఘటనతో తాను సుమారు రెండు లక్షల రూపాయల ఆస్తిని కోల్పోయానని వాపోయారు. కఠిన పరిస్థితుల్లో జీవిస్తున్న రైతులు ఇలాంటి నష్టాలను తట్టుకోలేరని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. పిడుగుపాటుతో ప్రాణాలు కోల్పోయిన బర్రెలను చూసి కుటుంబం సభ్యులు కంట తడి పెట్టారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్యస్పందన



**న్యాల్ కల్, ఏప్రిల్ 22 (జనం సాక్షి)**
మండలంలోని హద్దునూర్ గ్రామ శివారులోని ఈస్టర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. స్థానికులతో పాటు సమీపంలోని పలువురు అధిక సంఖ్యలో తరలివచ్చి చికిత్సలు చేయించుకున్నారు. మంగళవారం 'గార్డెన్ దొర మెమోరియల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. మరో 100 మందికి అవసరమైన పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కిషోర్, సామెల్, దేవదానం, సుధాకర్, సామెల్, స్వామి దాస్, నర్సింలు, ప్రణీత్, రోషన్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యను సర్కార్ పటిష్టం

**- డాక్టర్ చారగొండ వెంకటేష్**

**వెల్దండ ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
కల్వకుర్తి రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారగొండ వెంకటేష్, టి శాట్ సీఈవో వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ యాదవ్ కుమార్, సీనియర్ నాయకులు కాటిక రామస్వామి, అలీ డాక్టర్ వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కల్వకుర్తి నియోజక వర్గంలో విద్యాభివృద్ధికి సహకరించాలని వారిని కోరడం జరిగింది.



## కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కె.టి దొడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పేదింటి ఆడపడుచులకు కళ్యాణి లక్ష్మి,షాదీమూరక్ చెక్కులను గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచుల కోసం సీఎం రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పెళ్లికి కానుకగా 1 లక్ష 116 రూపాయలు చెక్కులు పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. మాజీ కౌన్సిలర్ నరహరిగౌడ్, రామాంజనేయులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలో ఫెయిలవడం జీవితంలో ఓటమి కాదు



**చేర్యాల ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** పరీక్షలో ఫెయిలవడం జీవితంలో ఓటమి కాదు.. అది కేవలం మన మార్గం సరిచేసుకోవాల్సిన అవకాశం అని పాల బాలరాజు సూచించారు. పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందకుండా మళ్లీ కొత్తగా ప్రయత్నించండి అని పటేల్ ఇంటర్ పరీక్షలు ఫెయిల్ అయిన విద్యార్థుల గురించి సందేశాన్ని అందించారు.

## అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



**కొండాపూర్ ఏప్రిల్ 22 (జనం సాక్షి) :** మండల పరిధిలోని చర్ల గోపులారం అంగన్వాడి కేంద్రం లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. అభివృద్ధి క్షేత్రాలలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంస పత్రాలు సూపర్వైజర్ విమల, అంగన్వాడి టీచర్ అనసూయ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ అందజేశారు. గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. వచ్చే సంవత్సరానికి అంగన్వాడి కేంద్రాల ద్వారా నమోదు కానున్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. పోషణ పక్షంలో భాగంగా పౌష్టికాహారం పై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవల గురించి పిల్లల తల్లిదండ్రులకు గ్రామస్తులకు తెలియజేశారు.

## ఘనంగా పోషణ పాక్వాడ ముగింపు సభ

**చేర్యాల ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** పోషణ పాక్వాడ ముగింపు పోషణ పాక్వాడ ముగింపు సందర్భంగా మంగళవారం నాడు ప్రాజెక్ట్ స్థాయి ప్రోగ్రామ్ ముస్త్యాల రైతు వేదికలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీడీపీఓ రమాదేవి పాల్గొని మాట్లాడుతూ.. ఈ సంవత్సరం పోషణ పాక్వాడ ముఖ్య ఉద్దేశాలు మొదటి వెయ్యి రోజులు, పోషణ ట్రాకర్ బెనిఫిసియరి మాడ్యులర్, ఎస్ఎస్ఎఫ్పి పిల్లల పర్యవేక్షణ, పిల్లలలో ఉబకాయత్వం ఈ నాలుగు విషయాల గురించి అందరూ అవగాహన కలిగివుండాలన్నారు. 16 మందికిసామూహిక అక్షరాభ్యాసం, 8 మందికి అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కనకరాజు, సూపర్వైజర్స్ పుష్పలత, రేణుక, ఉమాదేవి,నాగమణి, మాధవి, హెల్త్ సూపర్వైజర్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాలలో నీటి సమస్య పరిష్కారానికి కృషి

### మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 22 (జనం సాక్షి)**
వేసవికాలం దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో నీటి సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానని రాయకోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మునిపల్లి మండలంలోని మల్లికార్జునపల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో బోర్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజానరసింహ ఆదేశాలతో వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్తగా నీటి కొరత లేకుండా చూడాల ని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మల్లికార్జునపల్లి గ్రామం లో బోరు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్లికార్జునపల్లి మాజీ ఉప్పసర్పంచ్ గడీల విఠల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేష్ కురుమ, మాజీ ఎంపీటీసీ యాదయ్య , మునిపల్లి మండల సీనియర్ నాయకులు రేగోటి నరేష్ ,మల్లికార్జున్, శ్రీనివాస్ బస్వరాజ్, కృష్ణ, విష్ణు, డి. ఖలీంపాషా సోషల్ మీడియా మల్లికార్జునపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థిని ప్రతిభ

**నిజాంపేట్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)**



నిజాంపేట మండలంలోని రాంరెడ్డి పెట్ గ్రామానికి చెందిన పుట్టి సింధు బాచేపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతూ 2025 జాతీయ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ పథకం కింద అర్హత సాధించింది. చదువుకున్న పాఠశాలకు గ్రామస్తులకు తన ప్రతిభను చాటి సత్తా చాటుకుంది గ్రామస్తులు వర్షం వ్యక్తం చేశారు.

## వృథాగా మిషన్ భగీరథ నీరు

### కరువైన అధికారుల పర్యవేక్షణ


**ఝరాసంగం, ఏప్రిల్ 22(జనం సాక్షి):**
అసలే ఎండాకాలం రోజురోజుకు ఎండలు తీవ్రరూపం దాల్చుతుండటంతో దాహం తీర్చుకునేందుకు ప్రజలు నానా అవస్థలకు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ అవడంతో నీరు బయటకు చిమ్ముతూ వృథాగా పోతోంది. మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామ శివారులో రోడ్డు పక్కల సోమవారం రాత్రి నుంచి భగీరథ పైప్ లైన్ వాల్ లీకేజీ ఏర్పడడంతో, నీరు పైకి ఎగజిమ్ముతూ నీరు నేలపాలవుతుంది. మొన్నటి వరకు మిషన్ భగీరథ కార్మికులకు ప్రభుత్వం నెలనెలా వేతనాలు చెల్లించకపోవడంతో నిరసన తెలిపి విధులకు రాకుండా స్ట్రైక్ చేయడంతో. ప్రజలు బిందెడు నీళ్ల కోసం గ్రామాల సమీపంలోని వ్యవసాయ బోరు బావుల వద్దకు వెళ్లి తాగునీరు తెచ్చుకున్నారు. ఇప్పుడు మిషన్ భగీరథ పైప్లైన్ వాల్స్ లీకేజీ తో వృథాగా నీరు పోతుంది. ఇంటింటికీ తాగునీరందించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో తీసుకువచ్చిన మిషన్ భగీరథ పథకంపై అధికారుల పర్యవేక్షణ కరువైందని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పైప్ లైన్ కు ఏర్పడిన లీకేజీని బాగుచేయించాలని కోరుతున్నారు.



# ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి

### డిఇఓ వెంకటేశ్వర్లు

**రాయికోడు, ఏప్రిల్ 22, (జనం సాక్షి)**
ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతి, పదవి విరమణ తప్పనిసరి అని వారు విది నిర్వహణలో అందించిన మంచి పనులే చిరకాలం గుర్తుండి పోతాయని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు, మండల విద్యాధికారిగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన వడ్డే అంజయ్య కు నాగ్వార్ చౌరస్తాలోని పట్లోల్ల ఫంక్షన్ హాల్ లో మంగళవారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఇవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగులు ఏ రోజైతే ఉద్యోగంలో చేరుతాతో అదే రోజు వారియొక్క పదవి విరమణ తేదీని రాసి ఉంటుందన్నారు. అంజయ్య ఎక్కడ విధులు నిర్వహించిన కూడా పేరు మన్ననలు పొందారాన్నారు. పదవి



విరమణ పొందున్న అంజయ్య మంచి ఆయురా రోగ్యాలతో కుటుంబ సభ్యుల మధ్య మంచి జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్, తాజా మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, తదితరులు మాట్లాడారు అనంతరం అంజయ్యకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫైనల్ ఫలితాల్లో బాలికలదే పైచేయి







**న్యాల్ కల్, ఏప్రిల్ 22 (జనం సాక్షి)**
విడుదల చేసిన ఇంటర్ ఫైనల్ ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు.

మెరుగైన మార్కులు సాధించి సత్తా చాటరు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్ విద్యాశాఖ అధికారులు ఫలితాలను విడుదల చేశారు. మండల కేంద్రమైన న్యాల్ కల్, హద్దునూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో బాలికలు మెరుగైన మార్కులు సాధించి ప్రతిభను చాటారు. హద్దునూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినీలు సోనీ బైపీసీ 1000 మార్కులకు గాను 934, జరాబేగం బైపిసి 1000 మార్కులకు గాను 932, జీ వైష్ణవి ఎంపీసీ 1000 మార్కులకు గాను 929 లను సాధించారు. హద్దునూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 77 గురు విద్యార్థులు పరీక్షలు వ్రాయగా కేవలం 9 మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఈ మేరకు 12 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ సెకండియర్ లో 70 గురు విద్యార్థులకు గాను 69 విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 30 శాతం ఉత్తీర్ణులయ్యారు. న్యాల్ కల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో 125 గురు విద్యార్థులకు గాను 27 గురు ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ సెకండియర్ లో 103 విద్యార్థులకు గాను 73 గురు ఉత్తీర్ణులయ్యారు.

# ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు

**నార్సింగి ఏప్రిల్ 22 జనం సాక్షి**
ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రైవేట్ పాఠశాల వద్దు, ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అంటూ ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కలిసి ప్రభుత్వ పాఠశాల చేర్పించాలని కోరారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి సమస్యలను తెలుసుకోవాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటుందని, ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు 180 మంది వరకు ఉన్నారని, ఈ సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా విద్యార్థులు అందరిని కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. ప్రైవేట్ పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారని ప్రభుత్వ పాఠశాలలో అర్హతలు ఉన్న ఉపాధ్యాయులే విద్యాబోధన చేస్తారని వారన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఏఐ తరగతులు నిర్వహించచడం జరుగుతుందని అలాగే ఉచితంగా పాఠ్యపుస్తకాలు



బట్టలు మంచి పౌష్టికి ఆహారం అందిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్లు తిరుపతి, వీరేందర్, ఏఏపి స్వప్న, అనురాధ, కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచులు తాళ్ల కృష్ణగౌడ్ చెప్యాల మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ చెప్యాల బాలాజీ, గ్రామస్తులు లక్ష్మీ నర్సింలు, శ్రీరామ్ భరత్, అరుణ్ యాదవ్, రమేష్ యాదవ్, కందరి శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.